## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

సంపుటి: 03 సంచిక : 42 మంగళవారం, సెప్టెంబరు 10, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


## బీమా ప్రీమియంపై జీఎస్టీ తగ్గింపు!

జీఎస్టీ మండలిలో విస్తృత ఏకాభిప్రాయం

నవంబరు భేటీలో తగ్గింపుపై నిర్ణయం

క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ 5 శాతానికి తగ్గింపు

చిరుతిళ్లపై 18 నుంచి 12 శాతానికి..



## తెలుగు ముఖ్యం కాదంటే తెలుగువారిని అవమానించినట్లే


ఒక రాష్ట్రం గొప్ప.. మరో రాష్ట్రం కాదు అని ఉండదు

ఈ చిన్న విషయాన్ని అర్థం చేసుకోకపోవడం వల్లే పోరాటాలు

మోదీపై ప్రజలకు భయం పోయింది

అమెరికాలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: "తెలుగు అంటే ఒక భాష కాదు. ఒక చరిత్ర.. ఒక సంప్రదాయం.. ఒక సంస్కృతి" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ ఆదివారం డాల్‌సలో..



## స్పీకర్ స్పందించకుంటే మళ్లీ కోర్టుకే!

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విషయంలో బీఆర్ఎస్ యోచన


హైకోర్టు తాజా తీర్పుపై స్పీకర్ వైఖరిని బట్టి భవిష్యత్తు పోరాటంపై నిర్ణయం

మహారాష్ట్ర, హిమాచల్‌లో ఫిరాయింపులు.. స్పీకర్లు, కోర్టుల స్పందనపై అధ్యయనం

మహారాష్ట్రలో రెండేళ్లుగా నలుగుతున్న అనర్హత అంశం

హిమాచల్‌ప్రదేశ్‌లో అనర్హులుగా ప్రకటించిన స్పీకర్..

స్టేకు సుప్రీం నిరాకరణతో ఉప ఎన్నికలు



## ప్రజల కోసమే ఈ యుద్ధం


ప్రజల కోసమే ఈ యుద్ధం

ఏడాది కిందట నాకు అండగా నిలిచారు

అర్బన్ కంపెనీకి ఫోన్ చేస్తే ఇంటికే వచ్చి కొన్ని రిపేర్లు

ముంపు ప్రాంతాల్లో ఇంటింటికీ ఉచితంగా దుస్తులు

### బుడమేరు వరద బెజవాడను తాకకుండా అన్నీ చేస్తాం: చంద్రబాబు



అమరావతి: సరిగ్గా ఏడాది కిందట జగన్ ప్రభు త్వం నన్ను తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపించినప్పుడు ప్రజలు నా కోసం పోరాటం చేశారు. ఈ రోజు వారికి కష్టం వస్తే వరద ప్రాంతాల్లో బాధితులను ఆదుకోవడానికి నేను యుద్ధం చేస్తున్నాను' అని సీఎం చంద్రబాబు అన్నారు. సోమవా రం 9వ రోజు కూడా విజయవాడలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. సింగ్ నగర్ ఫ్లై ఓవర్ వద్ద మాట్లాడారు. 'ఆ రోజు నన్ను ప్రభుత్వం బస్సులో నుం చి దించి జైలుకు పంపింది. ఈ రోజు అదే బస్సులో కూర్చుని ప్రజల కోసం పనిచేస్తున్నాను. ఆ రోజు నా కోసం 80 దేశాల్లో తెలుగువారు రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలిపారు. నాకు అండగా నిలిచారు. నేను కూడా అదే స్థాయిలో నిలిచి పనిచేస్తున్నాను' అన్నారు.



## దేశంలో మంకీపాక్స్ నిర్ధారణ

విదేశాల నుంచి వచ్చిన వ్యక్తికి వైరస్ ఉన్నట్లు గుర్తింపు

క్లేడ్ 2 రకం వైరస్‌గా గుర్తింపు

రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ: మంకీపాక్స్ (ఎంపాక్స్) పెద్ద ఎత్తున వ్యాప్తి చెందుతున్న ఆఫ్రికా దేశం నుంచి ఇటీవల భారత్‌కు వచ్చిన ఓ వ్యక్తికి 'ఎంపాక్స్' ఉందని నిర్ధారణ అయింది.

## బలిమెల డ్యామ్ వద్ద 30 సెంటీమీటర్ల వర్షం

పూరీ వద్ద తీరం దాటిన తీవ్ర వాయుగుండం

ఉధృతంగా నదులు, వాగులు.. నిండిన జలాశయాలు

ఒడిశాలోనూ భారీవానలతో ఉప్పొంగిన నదులు

ప్రమాదకర రీతిలో శబరి.. కూనవరం వద్ద గోదారిలోకి..

గోదావరిలోనూ పెరుగుతున్న వరద

నీట మునిగిన రోడ్లు.. నిలిచిన రాకపోకలు

వేల ఎకరాల్లో నీట మునిగిన పంటలు

అల్లూరి జిల్లాలో కొండిచరియలు పడి యువతి మృతి

కాలువలకు గండ్లు.. కొట్టుకుపోయిన వంతెనలు

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఉత్తరాంధ్ర ఉక్కిరిబిక్కిరైంది. శనివారం మధ్యాహ్నం నుంచి సోమవారం ఉదయం వరకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. దీంతో నదులు, వాగులు, గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.





## వరద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం

హైదరాబాద్: రాష్ట్రంలో ఇటీవలి వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున సాయం అందించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. వరదలతో ప్రభావితమైన ప్రతి కుటుంబానికి రూ. 16,500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాలు ఇటీవలి వర్షాలకు ప్రభావితం అయ్యాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 మంది ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు సాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల ప్రభావంపై సోమవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎస్ శాంతికుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్‌లతోపాటు మున్సిపల్, వ్యవసాయం, పంచాయతీరాజ్, విద్యుత్, విద్య, రహదారులు, భవనాలు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఇందులో పాల్గొన్నారు.

# బలిమెల డ్యామ్ వద్ద 30 సెంటీమీటర్ల వర్షం



(మొదటి పేజీ తరువాయి)

రిజర్వాయర్లలో నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. బలిమెల డ్యామ్ వద్ద ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు ఏకంగా 30 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది. గోవిందపురం (విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం)లో 14, కృష్ణదేవిపేట (అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం), చింతపల్లి(అల్లూరి జిల్లా)లో 13, ముంచంగిపుట్టు(అల్లూరి జిల్లా), పెదనడిపల్లి(చీపురుపల్లి)లో 12, కాకరపాడు(అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం), రణస్థలంలో 11, పూసపాటిరేగ, భీమిలి, బొండపల్లి, బలిఘట్టంలలో 10, మెరకముడిదాం, చీపురుపల్లి, విశాఖపట్నం, గరివిడి, గంపరాయి, నర్సీపట్నం, ఎస్.రాయవరంలలో తొమ్మిది సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దక్షిణ ఒడిశాలోని మల్కన్‌గిరి, రాయగడ, గజపతి జిల్లాల్లోనూ భారీ నుంచి అతి భారీవర్షాలు కురిశాయి. మల్కన్‌గిరిలో 25, చిత్రకొండలో 23, కొరుకొండలో 20, మథిలిలో 15, లమత్‌పుట్‌లో 13, అంబదోలలో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఒడిశాలో భారీవర్షాలు కురవడంతో అటు నుంచి ఉత్తరాంధ్ర మీదుగా ప్రవహించే నదులు, వాగులకు వరద పోటెత్తింది. అల్లూరి, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పలుచోట్ల రోడ్లపై నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దక్షిణ ఒడిశాలో కురిసిన వర్షాలకు సీలేరు నదికి వరద పెరిగింది. 2006 తరువాత అత్యధికంగా శబరి నదిలో 10.27 మీటర్ల ఎత్తున వరద ప్రవహిస్తోంది. ఈ వరద కూడా కూనవరం వద్ద గోదావరిలో కలుస్తోందని, దీంతో మంగళవారంకల్లా గోదావరి ప్రవాహం పెరుగుతుందని తెలిపారు. అల్లూరి జిల్లాలో గెడ్డలు, వాగులు ఉగ్రరూపం దాల్చాయి. కల్వర్టులు, రోడ్లు ధ్వంసమయ్యాయి. జిల్లాలోని జీకేవీధి మండలం గాలికొండ పంచాయతీ చట్రాపల్లి గ్రామంలో వరద బీభత్సంతోపాటు కొండచరియలు విరిగిపడటంతో గిరిజన యువతి కొర్రా కుమారి(20) మృతి చెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. మృతురాలి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలోకి వర్షం నీరు చేరడంతో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. సీలేరు జల విద్యుత్ కేంద్రంలోకి కూడా నీరు ప్రవేశించింది. పాడేరు, లంబసింగి, గాలికొండ ఘాట్ మార్గాల్లో బండరాళ్లు, చెట్లు విరిగిపడటంతో జిల్లాలోని అన్ని ఘాట్ మార్గాల్లో రాకపోకలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ ఆదేశించారు. అనకాపల్లి జిల్లాలో 1,528 హెక్టార్లలో వరి పంట నీటమునిగింది. నర్సీపట్నం నుంచి అల్లూరి జిల్లా చింతపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై పలుచోట్ల కాజ్‌వేలు దెబ్బతిన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో 2,705 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. మహేంద్రతనయ, బహుదా, నాగావళి, వంశధార నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. గొట్టాబ్యారేజీ గేట్లను ఎత్తివేసి 11,553 క్యూసెక్కుల నీటిని వంశధార నదిలోకి విడిచిపెట్టారు. ఇక నారాయణపురం ఆనకట్ట గేట్లను ఎత్తి నాగావళి నదిలోకి నీటిని వదిలేస్తున్నారు. విజయనగరం జిల్లాలో చాలా చోట్ల ఇళ్లు, కార్యాలయాలు, ఇతర భవనాలు ముంపులోనే ఉన్నాయి. పంట పొలాలు చెరువుల్లా కనిపిస్తున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో పలుచోట్ల వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. అరటి, మొక్కజొన్న పంటలు నేలవాలాయి. నదీతీర ప్రాంతవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు.

తీవ్ర వాయుగుండం సోమవారం ఉదయం ఒడిశాలో పూరీ వద్ద తీరం దాటింది. తర్వాతీ పశ్చిమ వాయువ్యంగా, తూర్పు ఆగ్నేయంగా పయనించి ఛత్తీస్‌గఢ్‌లోని రాయిపూర్‌కు 360 కి.మీ. తూర్పుగా కేంద్రీకృతమై ఉంది. మంగళవారం నాటికి తీవ్ర అల్పపీడనంగా బలహీనపడే క్రమంలో ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్ వైపు పయనిస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం ఉత్తర కోస్తాలో పలుచోట్ల వర్షాలు, అక్కడక్కడా భారీవర్షాలు కురుస్తాయని పేర్కొంది. తీవ్ర వాయుగుండం తీరం దాటినా సముద్రం అల్లకల్లోలంగా ఉంది. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55, అప్పుడప్పుడు 65 కి.మీ. వేగంతో గాలులు వీస్తున్నాయి. మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని వాతావరణశాఖ హెచ్చరించింది.

## వరద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షలో వరద నష్టాన్ని అంచనా వేయడంతోపాటు దాన్ని పూడ్చుకునేందుకు ఎన్ని నిధులు కావాలన్న దానిపై చర్చించారు. వరదలు, నష్టంపై కేంద్రానికి పంపాల్సిన నివేదికలో పొందుపర్చాల్సిన అంశాలపై మంత్రి పొంగులేటి అధికారులకు పలు సూచనలు చేశారు. వరద బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సాయం అందించాలని ఆదేశించారు. బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సాయం పెంపు సమీక్షలో అధికారులు మాట్లాడుతూ.. వరదల కారణంగా ఖమ్మం జిల్లాలో ఆరుగురు, కొత్తగూడెంలో ఐదుగురు, ములుగులో నలుగురు, కామారెడ్డి, వనపర్తిలలో ముగ్గురి చొప్పున చనిపోయారని మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి పొంగులేటి.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలతో పూర్తిగా, పాక్షికంగా కూలిపోయిన ఇళ్లను గుర్తించి.. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. వరదలతో ప్రభావితమైన ప్రతి కుటుంబానికి రూ.16,500 చొప్పున సాయం అందించాలని.. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా నేరుగా బాధితుల ఖాతాల్లోనే జమ చేయాలని ఆదేశించారు. తొలుత రూ.10 వేల ఆర్థిక సాయం అనుకున్నప్పటికీ.. మానవతా దృక్పథంతో దాన్ని రూ.16,500కు పెంచామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వరద ముంపునకు గురైన పంట భూములకు ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించారు. ఇక మైనింగ్ వ్యర్థాలను ప్రభుత్వ భూముల్లో వేయడం వల్ల వరద వెళ్లక సూర్యాపేట, పాలేరులకు భారీగా నష్టం జరిగిందని అధికారులు సమీక్షలో మంత్రికి వివరించారు. దీంతో ఆ నష్టాన్ని మైనింగ్ ఏజెన్సీల నుంచే వసూలు చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సూచించారు. సమీక్షలో భాగంగా అధికారులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 358 గ్రామాలు వరద ముంపునకు గురయ్యాయని, దాదాపు 2 లక్షల మంది ప్రభావితమయ్యారని వివరించారు. 158 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, 13,494 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని చెప్పారు. వర్షాలు, వరదలతో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లు వేల కిలోమీటర్ల పొడవునా దెబ్బతిన్నాయని అధికారులు వివరించగా.. వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రోడ్లను పునరుద్ధరించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. శాశ్వత మరమ్మతులకు అవసరమైన కార్యాచరణను రెండు రోజుల్లో తయారు చేయాలని సూచించారు. పెద్ద, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులను కూడా వేగంగా చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, పీహెచ్‌సీలు ఏ మేరకు దెబ్బతిన్నాయనే వివరాలను సేకరించాలని సూచించారు. ఇక వర్షాలు, వరదల కారణంగా ఇండ్లలోకి నీరు చేరి.. ఇంటి పత్రాలు, ఆస్తి పత్రాలు, కుటుంబ సభ్యుల ఆధార్, రేషన్‌కార్డులు, విద్యార్థుల సర్టిఫికెట్లు తడిచిపోయాయని, కొన్నిచోట్ల కొట్టుకుపోయాయని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి... డాక్యుమెంట్లు పోయిన బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, వీలైనంత త్వరగా వారికి డూప్లికేట్ పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## స్పీకర్ స్పందించకుంటే మళ్లీ కోర్టుకే!

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విషయంలో అసెంబ్లీ స్పీకర్ నుంచి సానుకూల స్పందన రాని పక్షంలో మరోమారు కోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఫిరాయింపులపై పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద వేసిన రిట్ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టు సోమవారం తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. స్పీకర్ నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ ప్రసాద్‌కుమార్ అనుసరించే వైఖరిని బట్టి తమ భవిష్యత్తు న్యాయ పోరాటం ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్‌రావు (భద్రాచలం), కడియం శ్రీహరి (స్టేషన్ ఘనపూర్)పై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఈ ఏడాది మార్చిలో స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. స్పీకర్ స్పందించకపోవడంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో హైకోర్టును ఆశ్రయించింది. తాజాగా కోర్టు తీర్పు నేపథ్యంలో.. ఇటీవలి కాలంలో ఇదే తరహాలో ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఆయా రాష్ట్రాల స్పీకర్లు అనుసరించిన వైఖరిని బీఆర్ఎస్ పరిశీలిస్తోంది. మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్‌లో చోటు చేసుకున్న ఫిరాయింపులు, ఆయా సందర్భాల్లో స్పీకర్, కోర్టులు స్పందించిన తీరును అధ్యయనం చేస్తోంది. మహారాష్ట్రలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశం సుమారు రెండేళ్లుగా అనేక మలుపులు తిరుగుతూ వస్తోంది. 2022 జూన్ 21న ప్రస్తుత మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే కొందరు శివసేన ఎమ్మెల్యేలతో సొంత గ్రూప్‌ను ఏర్పాటు చేసుకుని బీజేపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. తర్వాతి కాలంలో కొందరు ఎన్‌సీపీ ఎమ్మెల్యేలు కూడా షిండే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో చేరారు. షిండే వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ అప్పట్లో సీఎంగా ఉన్న శివసేన అధినేత ఉద్ధవ్ థాక్రే డిప్యూటీ స్పీకర్ (స్పీకర్ పదవి ఖాళీగా ఉండటంతో)కు పిటిషన్లు తమదే అసలైన శివసేన అంటూ షిండే వర్గం అనర్హత పిటిషన్లు ఇచ్చింది.

## 11న గుంటూరుకు వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు జైల్లో ఉన్న వైఎస్సార్‌సీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను జగన్ పరామర్శించనున్నారు. టీడీపీ కార్యాలయం దాడి కేసు తిరగదోడి మరీ.. చంద్రబాబు ప్రభుత్వం సురేష్‌పై అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేయించిన సంగతి తెలిసిందే. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యథేచ్ఛగా వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తూ.. ఇష్టానుసారం కేసులను బనాయిస్తోంది. ఈ క్రమంలో చట్టాన్ని, న్యాయస్థానాలను కూడా ఉల్లంఘిస్తోంది. రాజకీయ ప్రతీకార చర్యల్లో భాగంగానే.. నందిగం సురేష్‌ను కూడా అరెస్టు చేశారు. మంగళగిరి కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. మూడేళ్ల క్రితం(2021) నాటి సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి తీవ్ర పదజాలంతో దూషణలు చేశారు. దీంతో మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఈ ఘర్షణలకు సంబంధించిన కేసును అధికారంలోకి రాగానే.. చంద్రబాబు ప్రభుత్వం తిరిగి తెరిచింది. ఉద్దేశపూర్వకంగా.. కొంతమంది దగ్గరి నుంచి సాక్ష్యం పేరుతో స్టేట్‌మెంట్లు తీసుకుంది. ఆపై కొందరు వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టింది.

## తెలుగు ముఖ్యం కాదంటే తెలుగువారిని అవమానించినట్లే

టెక్సస్ ఇండియన్ అమెరికన్ కమ్యూనిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, ఆరెస్సెసపై నిప్పులు కురిపించారు. భారత సమాఖ్య వ్యవస్థ గురించి మాట్లాడుతూ.. తెలుగును ప్రత్యేకంగా ప్రస్తావించారు. "భారత జాతీయగీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుంది. అన్ని రాష్ట్రాలను సమానంగా చూపిస్తుంది.ఒక రాష్ట్రం మాత్రమే గొప్ప అని ఎక్కడా చెప్పదు. ఏ రాష్ట్రం ఎక్కువా కాదు. తక్కువా కాదు. భాషలు సంప్రదాయాలు కూడా సమానమే. తెలుగునే తీసుకోండి.. మనం తెలుగు కేవలం భాషగా మాత్రమే కాకుండా.. చరిత్ర, సంప్రదాయం, సంస్కృతిగా చూస్తాం. హిందీతో పోలిస్తే తెలుగు భాష అంత ముఖ్యం కాదని ఒకవేళ ఆ రాష్ట్ర ప్రజలకు చెబితే.. అది వారిని అవమానించినట్లే" అని వ్యాఖ్యానించారు. ఈ చిన్న తేడాను కొందరు అర్థం చేసుకోకపోవడం వల్లే భారత్‌లో పోరాటాలు జరుగుతున్నాయంటూ బీజేపీపై ఫైర్ అయ్యారు. భారత రాజకీయాల్లో ప్రేమ, గౌరమర్యాదలు, మానవత్వం లోపించాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము (కాంగ్రెస్) మాత్రం కుల, మత, సంస్కృతి, చరిత్ర అనే తరతమబేధాల్లేకుండా ప్రతి ఒక్కరికీ సమానావకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని ఉద్ఘాటించారు. "ఆరెస్సెస్ భారత్‌ను ఒక భావజాలంగా భావిస్తుంది. మహిళలు ఇంటికే పరిమితమవ్వాలనే ధోరణిలో ఉంటుంది. మేము మాత్రం భారత్ అంటే.. బహుళ భావజాలాలు అని విశ్వసిస్తాం. అమెరికా మాదిరిగానే మేము కూడా ప్రతి ఒక్కరికీ భాగస్వామ్యం కల్పించాలని కోరుకుంటాం. కుల, మత బేధాల్లేకుండా ప్రతి ఒక్కరూ తమ కలలను సాకారం చేసుకునేందుకు సహకరిస్తాం" అని స్పష్టం చేశారు. భారత ఎన్నికల ఫలితాలు వచ్చిన కొద్ది క్షణాల్లోనే.. ప్రజలు బీజేపీకి, ప్రధాని మోదీకి భయపడడం మానేశారనే విషయాన్ని తాను గుర్తించానన్నారు. ఇది రాజ్యాంగాన్ని అర్థం చేసుకున్న ప్రజలు సాధించిన భారీ విజయంగా ఆయన అభివర్ణించారు. "నేను ఏం చెప్పాలనుకుంటున్నానంటే.. భారత్ అంటే.. రాష్ట్రాల సమాఖ్య. అందుకే అన్ని ప్రాంతాలను, భాషలను, సంస్కృతులను గౌరవించాలి. అన్ని కులాలను గౌరవించాలి" అని వ్యాఖ్యానించారు. ఈ తరతమబేధాలతోనే భారత్‌లో నైపుణ్యం ఉన్నవారిని పక్కనపెడుతున్నారని పేర్కొంటూ.. మహాభారతంలో ఏకలవ్యుడి ఉదంతాన్ని ఉటంకించారు. "నైపుణ్యత ఉన్నవారిని పాలకులు గౌరవించడం లేదనేది నా భావన" అని స్పష్టం చేశారు. తాము విపక్షంలో ఉన్నామని.. విపక్షం అంటే ప్రజల గొంతుక అని అన్నారు. భారత్, అమెరికా మధ్య స్వేచ్ఛాయుత రాకపోకలు ఉండాలనేదే తన ఆకాంక్ష అని వివరించారు. చైనాతో పోలిస్తే భారత్‌లో నిరుద్యోగం ఎక్కువ ఉందన్నారు. భారత్ సహా.. పాశ్చాత్య దేశాలు, అమెరికా, ఐరోపా ఉత్పత్తిని మానేసి.. ఆ పనిని చైనాకు అప్పజెప్పాయని, దీని వల్ల ఈ దేశాల్లో నిరుద్యోగం పెరిగిందని పేర్కొన్నారు.ఆరెస్సెస్, బీజేపీపై రాహుల్‌గాంధీ అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక ద్రోహికి ఆరెస్సెస్ అంటే అర్థం కాదని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఆరెస్సెసను అర్థం చేసుకోవాలంటే రాహుల్ ఎన్నో జన్మలెత్తాలని, దేశాన్ని విమర్శించేందుకు విదేశాలకు వెళ్లేవారికి సంఘ్ మూల సిద్ధాంతాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఆరెస్సెస్ పాత్ర గురించి రాహుల్ ఏదైనా టెక్నాలజీని ఉపయోగించి.. తన నానమ్మ దగ్గర తెలుసుకోవాలన్నారు.భారతదేశ విలువల నుంచి ఆరెస్సెస్ జన్మించిందన్నారు.

## బీమా ప్రీమియంపై జీఎస్టీ తగ్గింపు!

న్యూఢిల్లీ: ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియం చెల్లింపులపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు. దీన్ని తగ్గించే విషయమై జీఎస్టీ మండలి విస్తృత ఏకాభిప్రాయానికి వచ్చినట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. సోమవారం ఆమె నేతృత్వంలో జీఎస్టీ మండలి 54వ సమావేశం జరిగింది. అనంతరం మంత్రి విలేకర్లతో మాట్లాడారు. బీమా ప్రీమియంలపై ఎంత మేరకు పన్ను తగ్గించాలనే అంశంపై నవంబరులో జరిగే జీఎస్టీ మండలి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియం చెల్లింపులపై జీఎస్టీని తగ్గిస్తే కలిగే ప్రభావాలపై కేంద్రం, రాష్ట్రాల పన్నుల అధికారులతో కూడిన ఫిట్‌మెంట్ కమిటీ సమగ్ర నివేదికను జీఎస్టీ మండలికి అందజేసింది. బీమా ప్రీమియంలపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని తగ్గించాలని రాష్ట్రాలన్నీ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు నిర్మల తెలిపారు. దీనిపై వచ్చే నెలాఖరులోగా నివేదిక సమర్పించాలని బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలోని మంత్రుల బృందాన్ని ఆదేశించినట్లు చెప్పారు. ఆ నివేదికను పరిశీలించిన తర్వాత నవంబరులో జరిగే మండలి భేటీలో బీమా ప్రీమియంపై ఎంత మేరకు జీఎస్టీ తగ్గించాలనేదానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇక తాజా సమావేశంలో క్యాన్సర్ ఔషధాలపై 12 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని నిర్ణయించినట్లు చెప్పారు.



# హాస్పిటల్ పరికరాలు వస్తువుల వేలం

జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 9 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లా హాస్పిటల్ నందు ఉపయోగం లో లేని పరికరాలు ఇతర వస్తువులను వేలం వేయడానికి హాస్పిటల్స్ సూపరెండెంట్ మరియు కమిటీ నిర్ణయించడం జరిగిందని, ఇట్టి వస్తువులను బిడ్డర్స్ పరిశీలించి సీల్డ్ కోటేషన్ లు తేది 11 నుండి 18 వ తేదీ వరకు సమర్పించవలసిందిగా తెలిపారు. ఈ సీల్డ్ కోటేషన్ లు 20 వ తేది రోజున హైయెస్ట్ బిడ్డింగ్ చేసిన వారికి ఈ పరికరాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని సోమవారం రోజున కుటుంబ సమేతంగా దర్శించుకొని తన మనుమడికి అన్నప్రాసన చేయించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు వారికి ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ధర్నా

జన సముద్రం జిల్లా ప్రతినిధి:చందుపట్ల సోసైటీ లో మూడు వీడుతలో వచ్చిన రుణమాఫీ ఏ ఒక రైతు కూడా ఇంత వరకు రుణమాఫీ కీ సంబందించిన డబ్బులు చెలిచలేదు మరియు రుణమాఫీ కానీ రైతుల గురించి పట్టిచుకోవడం లేదు ఏ విషయం అడిగిన సమాధానం చెప్పకుండా సోసైటీ వారు ఎస్బిఐ బ్యాంకు వారి పేరు చెపుతా కాలయాపన చేస్తున్నారు ఈ విషయం పైన బీజేపీ మండల శాఖ మరియు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ రోజు చందుపట్ల బ్యాంకు దగ్గర ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ భువనగిరి మండల అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు పకిర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ ఏనికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతుల అందరికీ రుణ మాఫీ బె షరతు గా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో కాలభైరవ, మాణిక్యం రెడ్డి, మాటరి అనీల్, భాస్కర్, కృష్ణ, కర్ణకర్, సాయి, గోవర్ధన్, అశోక్, శివ మరియు సొసైటి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల స్తూపం వద్ద జిట్టా విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలి

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

భువనగిరి,సెప్టెంబర్ 8 జన సముద్రం జిల్లా ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమకారుడు,నిఖార్సైన తెలంగాణ,వాది స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్యవిగ్రహాన్ని పట్టణం లోని అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేయాలనీ భిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడారు.తన సొంత ఆస్తులను కరిగించి తెలంగాణ రాష్ట్ర సాధనకు పాటు పడిన గొప్ప మహోన్నత వ్యక్తి అదే విధంగా గ్రామాలలో పట్టణాలలో వాటర్ ఫిల్టర్ లు ఏర్పాటు చేసారని, భువనగిరి పట్టణం బస్టాండ్ ఎదురుగా తెలంగాణ యువజన సంఘాల అధ్యక్షునిగా జిట్ట బాలకృష్ణారెడ్డి స్వామి వివేకానంద కాస్య విగ్రహాన్ని నెలకొల్పారు. తన మేనమామ సొంత నిధులతో చిలుముల రామచంద్రారెడ్డి 1,20లక్షలతో జూనియర్ కళాశాల స్థాపించారు .ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధనకై జిట్టా ఎన్నో పోరాటాలు చేసారని గల్లీ నుండి ఢిల్లీ వరకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయం ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని అన్నారు. భువనగిరి ఖిల మూడు రోజులు పాటు లైట్లు వేసి ఎంతో ఘనత తెలంగాణ సాంప్రదాయాల కట్టుబాట్లు పండుగలు ధూమ్ ధామ్ అనేక కార్యక్రమాలతో తెలంగాణ చాటు చెప్పిన గొప్ప మహనీయుడు జిట్టబాలకృష్ణారెడ్డి అని అన్నారు.

# దివిస్ కంపెనీ నుండి ఆరెగూడెం గ్రామం రైతులను, ప్రజలను కాపాడాలి - పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

## రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్

జన సముద్రం జిల్లా ప్రతినిధి:దివిస్ కంపెనీ నుండి వెలువడే విషవాయువు, వ్యర్థ రసాయనాల నుండి ఆరెగూడెం గ్రామ రైతులను, ప్రజలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన రైతులు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండుగే కు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ దివిస్ కంపెనీ యాజమాన్యం చట్ట విరుద్ధంగా కంపెనీ ఆవరణలో వందల ఫీట్ల లోతు వందలాది బోర్లు వేసి కంపెనీ నుండి వెలువడే వ్యర్థ రసాయనాలను బోర్లలోకి పంపడంతో వ్యర్థ రసాయనాలు భూమిలోకి ఇంకి ఆరెగూడెం గ్రామంలోని మొత్తం వ్యవసాయ భూమిలోని భూగర్భ జలాలు కలుషితమ య్యాయన్నారు. సంబంధిత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు గత నెలలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నీళ్లను పరీక్షల కోసం ల్యాబ్ కు పంపుతున్నామని చెప్పి నేటికీ ఏం జరిగిందో తెలుపలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న దివిస్ కంపెనీ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలుషితమైన నీళ్లను పశువులు తాగి చనిపోతున్నాయన్నారు. ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీళ్లను కొనుగోలు చేసి పశువులకు తాపుతున్నారన్నారు. మహిళలకు, గేదెలకు గర్భం నిలుస్తలేదన్నారు. ఈ నీటితో స్నానం చేసిన మనుషులు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. వేసిన పంటలు మాడి మసైపోతున్నాయ న్నారు. ఎన్నిసార్లు బాధిత ప్రజలు దివిస్ కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లినప్పటికి



యాజమాన్యం దురుసుగా మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి, ఏం చేసుకుంటారో చేసుకోండని దబాయిస్తున్నారన్నారు. ఇట్టి సమస్యపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లాకు చెందిన మంత్రులు స్పందించి ఆరెగూడెం గ్రామ ప్రజలకు న్యాయం చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని, క్షేత్రస్థాయిలో ఆరెగూడెం గ్రామానికి వచ్చి కలెక్టర్ పరిశీలించాలని కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ నరసింహులు, చీరిక సంజీవరెడ్డి, అలివేలు, నాయకులు గంగదేవి సైదులు, బబ్బురి పోశెట్టి, మాయ కృష్ణ, రాగీరు కిష్టయ్య, మచ్చ భాస్కర్, పల్లె మధుకృష్ణ, యాట బాలరాజు, పల్లె శివ, ఆకుల ధర్మయ్య, పొట్ట శ్రీను, కస్తూరి శంకరయ్య, బోయ యాదయ్య, బోదాసు వెంకటేశం, హెూటల్ మారయ్య, బందెల ఎల్లయ్య పాల్గొన్నారు.



# భూ కబ్జాకు గురవుతున్న చెరువులను కాపాడండి ఎమ్మార్వో కు వినతి

ఖానాపూర్ నియోజకవర్గ (జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 9జన్నారం మండలంలో ఉన్న చెరువుల భూములు భూకబ్జాలకు గురికాకుండా చూడాలని చెరువుల పరిరక్షణ కమిటీ చైర్మన్ విజయ్ ధర్మ అన్నారు సోమవారం చెరువుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డికి వినతి పత్రం అందించారు చెరువులు చెరువు శిఖం మత్తడుల భూమి కుంటలు కొంతమంది ఆక్రమించుకున్నారని వాటిని స్వాధీనోగం చేసుకోవాలని కోరారు



# యాదాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-మంగళవారం రోజున చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని ఉదయం 10:45 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే తెలిపారు.వర్ధంతి కార్యక్రమానికి బీసీ కుల సంఘ నాయకులు ప్రజలు అధికారులు హాజరుకావాలని వారు కోరారు.



# ధోబి ఘాట్ చాకరికుంటలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని కలెక్టర్ వినతి

యాదాద్రి భువనగిరి జనసముద్రం జిల్లా ప్రతినిధి:- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సమీకృత కార్యాలయంలో దోబీ ఘాట్ చాకలి కుంటలో అక్రమంగా నిర్మించిన కట్టడాల పై జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే కు వినతి పత్రం అందజేశారు. ఈ సదర్భంగా రజక నాయకులు మాట్లాడుతూ రామన్నపేట గ్రామంలో రజక సహకార సంఘనికి చెందిన సర్వేనెంబర్ 698 ఏ 2-05 గుంటల భూమిని దోబీ ఘాట్ కొరకు రజక సంఘనికి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అట్టి భూమి నందు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా లవణం చంద్రశేఖర్ తండ్రి సత్య నారాయణ, పచ్చ సుశీల భర్త మురళి, దండ్ల సమ్మయ్య, తండ్రి వెంకటయ్య, కుంకు శీను, తండ్రి వెంకటయ్య కుంకు శీను, రమణయ్య తండ్రి తిరుపతయ్య శివరాత్రి మోహన్ తండ్రి రాములు రామన్నపేట మరియు కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా అక్రమంగా ఈ యొక్క రజకుల ధోబిఘట్ ప్రదేశమును భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టినారు. ఈ విషయం పైన విచారణ చేసి దౌర్జన్యంగా చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించి కూల్చివేసి ఆక్రమ నిర్మాణాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కలెక్టర్ వేడుకున్నారు రజక సంఘం సహకార సంఘం ధోబిఘాట్ స్థలాన్ని కాపాడి మాకు న్యాయం చేయగలరని కోరారు. కార్యక్రమంలో రజక సంఘల జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శివకుమార్, రజక సహకారసంఘం అధ్యక్షుడు అక్కనపల్లి లింగయ్య , దామర నరసింహ మంద మల్లేశం దాగునూరి బాలరాజు, నామవండి అంజయ్య తునికి శివకుమార్ దావులూరి నరేష్ కల్లూరి నరసింహ దామర అంజయ్య, సభ్యులు పాల్గొన్నారు.





# వృత్తిపరంగా బోధించిన సేవలకుగాను ఉత్తమ అవార్డుకు ఎన్నికైన సూర్య వంశీ గణేష్ కుమార్

ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం) న్యూస్ సెప్టెంబర్ 9ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంద్రవెల్లి గ్రామానికి చెందిన సూర్యవంశి గణేష్ కుమార్ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా పాఠశాల తోటి ఉపాధ్యాయులు వారికి శనివారం రోజున సన్మాన కార్యక్రమం నిర్వహించారు.వృత్తిపరంగా పాఠశాల పిల్లలకు బోధించిన సేవలగ్గాను ఆదిలాబాద్ మరాఠీ మధ్యమము పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యవంశి గణేష్ కుమార్ ఆదిలాబాద్ జిల్లా ఉత్తమ పురస్కారం లభించింది ఉపాధ్యాయుల దినోత్సవం రోజున అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్ష ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ చేతుల మీదుగా పురస్కారాన్ని తీసుకున్నారు శనివారం రోజున పాఠశాల ఉపాధ్యాయులు ఆయనకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూగ్రామం ఇంద్రవెల్లి నుంచి 30 కిలోమీటర్లు అప్ అన్ డైన్ గా సమయస్ఫూర్తి పాటిస్తూ అదిలాబాద్ లో 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయ బోధన చేస్తున్నారు అదిలాబాద్ ఊర్బన్ మరాటి పాఠశాలలో ఇతను ఒక ఆదర్శం ప్రధానోపాధ్యాయులు అయ్యుండి కూడా స్కావెంజర్ పనిని కూడా ఎంతో ప్రేమగా చేస్తారు ఒక రైతు చేనులో ఎలా కష్టపడితే ఆ చేను ఎంత బాగుంటుందో అలాగే పాఠశాలలో కూడా మా ఉపాధ్యాయుడు పిల్లల భవిష్యత్తు కోసం అంత కష్టపడతారు అని తోటి ఉపాధ్యాయులు చెబుతున్నారు తెలంగాణ రాష్ట్ర బుక్ మరాఠీ ట్రాన్స్లేషన్ లో ఇతను చాలా చురుకుగా పాల్గొంటారు తను సేవలు అందిస్తూ ఉంటారు తన పాఠశాల బాగుండాలని సేఫ్ గా ఉండాలని పాఠశాల సలన్దర్లో 14 సీసీ కెమెరాలు తన సొంత ఖర్చులతో పెట్టించారు ఆయన విద్యార్థులు ఎందరో మంచి జాబు చేస్తున్నారు ఆయన మాత్రం పిల్లల క్రమశిక్షణ సేవా కోసం ఇక్కడే స్థిరపడి ఉండిపోయారు సమాజ సేవలో కూడా ముందుంటారు ప్రతి సంవత్సరం రెండుసార్లు బ్లడ్ డొనేట్ చేస్తారు మరాఠీ గైడ్లు లేక ఇబ్బందులు పడుతున్న తన భార్య మీద ఉన్న నాలుగు తులాల బంగారాన్ని అమ్మి ఎస్ ఎస్ సి( బి ఐ ఒ) సైన్స్ గైడ్ ని తయారు చేశారు బడిలో తను చేయని సేవ లేదు ఇలాంటి ఉపాధ్యాయులు మా పాఠశాలలో ఉన్నందుకు మేము చాలా గర్వపడుతున్నామని తోటి ఉపాధ్యాయులు హర్షితులయ్యారు.



# ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యవేదిక చలో కరీంనగర్. షెడ్యూల్ కులాల ఏబిసిడి వర్గీకరణ పై సదస్సును జయప్రదం చేద్దాం.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ (సతీష్ ఎర్రోళ్ల) సెప్టెంబర్ 9:

శనిగరపు వెంకటేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి.శనిగరపు స్వరూప జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యవేదిక చలో కరీంనగర్ వేలాదిగా తరలిరండి తేదీ 10-09- 2024 మంగళవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు స్థలము ఇందిరా గార్డెన్ ఫంక్షన్ హాల్ పద్మా నగర్ కరీంనగర్ టౌన్ జరుగు సభను విజయవంతం చేయగలరు.షెడ్యూల్ కులాల ఏబిసిడి వర్గీకరణ పై సదస్సును జయప్రదం చేద్దాం.ముఖ్య అతిథులు దామోదర రాజనర్సింహ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి,డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,శాసనసభ్యులు మానకొండూరు %ట% జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు.అట్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ %ట% శాసనసభ్యులు ధర్మపురి.ఆరెపల్లి మోహన్,మాజి ప్రభుత్వ విప్.మాజి శాసనసభ్యులు మానకొండూరు మరియు మాజీ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు. గౌరవ గజ్జల కాంతం,టి పి ఎస్ జాక్ రాష్ట్ర చైర్మన్.కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో సభను జయప్రదం చేయగలరు.



## ధోబి ఘాట్ చాకరికుంటలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని కలెక్టర్ వినతి

యాదాద్రి భువనగిరి జనసముద్రం జిల్లా ప్రతినిధి:- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సమీకృత కార్యాలయంలో దోబీ ఘాట్ చాకలి కుంటలో అక్రమంగా నిర్మించిన కట్టడాల పై జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే కు వినతి పత్రం అందజేశారు. ఈ సదర్భంగా రజక నాయకులు మాట్లాడుతూ రామన్నపేట గ్రామంలో రజక సహకార సంఘనికి చెందిన సర్వేనెంబర్ 698 ఏ 2-05 గుంటల భూమిని దోబీ ఘాట్ కొరకు రజక సంఘనికి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అట్టి భూమి నందు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా లవణం చంద్రశేఖర్ తండ్రి సత్య నారాయణ, పచ్చ సుశీల భర్త మురళి, దండ్ల సమ్మయ్య, తండ్రి వెంకటయ్య, కుంకు శీను, తండ్రి వెంకటయ్య కుంకు శీను, రమణయ్య తండ్రి తిరుపతయ్య శివరాత్రి మోహన్ తండ్రి రాములు రామన్నపేట మరియు కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా అక్రమంగా ఈ యొక్క రజకుల ధోబిఘట్ ప్రదేశమును భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టినారు. ఈ విషయం పైన విచారణ చేసి దౌర్జన్యంగా చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించి కూల్చివేసి ఆక్రమ నిర్మాణాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కలెక్టర్ వేడుకున్నారు రజక సంఘం సహకార సంఘం ధోబిఘాట్ స్థలాన్ని కాపాడి మాకు న్యాయం చేయగలరని కోరారు. కార్యక్రమంలో రజక సంఘల జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శివకుమార్, రజక సహకారసంఘం అధ్యక్షుడు అక్కనపల్లి లింగయ్య , దామర నరసింహ మండ మల్లేశం దాగునూరి బాలరాజు, నామవండి అంజయ్య తునికి శివకుమార్ దావులూరి నరేష్ కల్లూరి నరసింహ దామర అంజయ్య, సభ్యులు పాల్గొన్నారు.




## విధ్యార్థినీలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల పట్ల అవగాహన కలిగి ఉండాలి



జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 9 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లాలోని రంగంపల్లి ఎం.పి .యు .పి .ఎస్ పాఠశాల నందు పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ చెంద్రు.స్వప్న, ఫైనాన్స్ లిటరసీ,సేరు. సంధ్యా రాణి మాట్లాడుతూ ఆడపిల్లల సంఖ్య రోజు రోజుకు తగ్గి పోతుందని, కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో బేటీ పడవో పథకాన్ని ఏర్పటు చేసారని, ఆడపిల్లల రేటును పెంచడం,శిశు మరణాల రేటును తగ్గించడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అడపిల్లలు,అన్ని రంగాల్లో ముందుండలి, అని వారికి అండగ పొక్ సో చట్టం, 2013 బాల్య వివాహ నిషేధ చట్టం 2006 చట్టాలు ఉన్నాయని వివరించారు. హెల్ప్ లైన్ నంబర్స్, 1098,181షి టిం , సఖి కేంద్రం,181 సైబర్ క్రైం 1930, సేవల గురించి వివరించారు , అడపిల్లలు చాల జాగ్రతగా ఉండాలని ప్రతి ఒక్కరికి,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి తెలిసి వుండాలి అన్నారు. మరియు విద్యా ఆయుధం వంటిదని, ఉన్నత విధ్యా విధానం స్కాలర్ షిప్ ల గురించి వివరించారు. అనంతరం ప్రభుత్వ పథకాల గురించి ఆర్థిక అక్షరాస్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్: వాని శ్రీ ,ఉపాధ్యాయ భృదము ,విద్యార్థులు ఉన్నారు



## మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 14 వ వర్ధంతి.

### పొన్నం సత్తయ్య గౌడ్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించిన.పొన్నం ప్రభాకర్

జనసముద్రం న్యూస్(సెప్టెంబర్ 9) హుజురాబాద్. రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్,14 వ వర్ధంతి కార్యక్రమం కరీంనగర్లోని వారి తోటలో జరిగింది.పొన్నం సత్తయ్య గౌడ్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,మనోహర్ రెడ్డి,మక్కన్ సింగ్ ఠాకూర్,ఎంపి సురేష్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,కరీంనగర్ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ,కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి,సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్, హుస్నాబాద్,కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు.

## బునాదిగాని కాల్వ (ధర్మారం) కాలువకు వెంటనే నిధులు మంజూరు చేయాలి - గోదావరి జలాలను మలించాలి

### -రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-బునాదిగానికి కల్వకు నిధులు మంజూరు చేసి ఈ కాలువలోకి గోదావరి జలాలను మళ్ళించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున బీబీనగర్ మండలం ఎర్రబెట్టె తండా దగ్గర బునాదిగాని కాలువను పరిశీలించి మోటార్ సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రము ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ బునాదిగాని కాల్వ నీళ్లు అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు చేరుకోవాలంటే వెడల్పు,లోతు రెట్టింపు చేయాలని అన్నారు.అందుకోసం వెంటనే పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ నెల 10, 11 తేదీలలో జరిగే సైకిల్ యాత్రలో పార్టీలకతీతంగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.బస్వాపురం రిజర్వాయర్ కు వచ్చే కాలువను మళ్లించి వడపర్తి కత్వలోకి గోదావరి నీళ్లు తెచ్చి బీబీనగర్ చెరువు నింపి,అక్కడి నుండి బునాదిగాని కాలువలోకి మూసీ విషపు నీళ్లకు ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని ఈ నెల 10,11 తేదీలలో అడ్డగూడూరు మండలం నుండి భువనగిరి కలెక్టరేట్ వరకు నిర్వహిస్తున్న మోటార్ సైకిల్ యాత్రలో రైతులు,వృత్తిదారులు,వ్యవసాయ కూలీలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.పాలకులు ఎవరు మారినా మూసీ జల కాలుష్యాన్ని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.2006 లో బునాదిగాని కాలువకు శంకుస్థాపన చేస్తే 18 సంవత్సరాల గడిచినా నేటికీ పూర్తి కాలేదన్నారు.ఇప్పటికైనా మూసీ జల కాలుష్యాన్ని నివారించాలని,మూసీ ప్రాంత ప్రజల బతుకుల బాగుకోసం,పండించే పంట,చేపలు, పాలు, కల్లు, కూరగాయలు విషతుల్యం కాకుండ ఉండడానికి మంచినీళ్ల కోసం గోదావరి జలాల సాధన కోసం అడ్డగూడూరు, మోత్కూరు, ఆత్మకూరు,మోట కొండూరు, వలిగొండ,భువనగిరి మండలాల మీదుగా 11వ తేదీన బీబీనగర్ మండల కేంద్రానికి ఉదయం 11 గంటలకు మోటార్ సైకిల్ యాత్ర చేరుకొని ఇక్కడి నుండి భువనగిరి పట్టణం మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు గాడి శ్రీనివాసు,కందాడి దేవేందర్ రెడ్డి, బానోతు రోజా,ఓవల్ దాస్ సతీష్,శ్రావణ్,దండెబోయిన శ్రీశైలం,బండారి శ్రీరాములు,చెంచుల సురేందర్, బానోత్ నవీన్,బానోత్ కుమార్,బానోత్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం -తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి తప్పదు!నెల రోజుల తర్వాత దానం నాగేందర్ ను రోడ్లపై ఉరికిస్తాం

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జనసముద్రం న్యూస్(సెప్టెంబర్ 9) హుజురాబాద్.తెలంగాణలో అతి కొద్ది సమయంలోనే ఉప ఎన్నికలు రాక తప్పదని అందులో పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా ఓటమి పాలవడం ఖాయమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదులోని బీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి తనతో పాటు వివేక్ హైకోర్టులో వేసిన పిటిషన్ ద్వారా హైకోర్టులో అద్భుతమైన తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ డబుల్ స్టాండర్డ్ గా మిగిలిపోయింది అన్నారు. హిమాచల్ ప్రదేశ్ లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపికి ఓటు వేస్తే 48 గంటల్లోపే కాంగ్రెస్ పార్టీ వారిపై అనార్హత వేటు వేసిందని అన్నారు. అనహర్హత వేటు వేసిన ఆ ఎమ్మెల్యేలకు పెన్షన్ కూడా ఇవ్వద్దని నిర్ణయం తీసుకున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ తో పాటు ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉన్నప్పుడు డబుల్ స్టాండర్డ్ గా ఎందుకు వ్యవహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్ లో అనర్హత వేటు వేస్తారని, కర్ణాటకలో కాపాడుకుంటారని ,తెలంగాణ లో మాత్రం ఇన్సెంటివ్స్ ఇచ్చి మరి పార్టీలో చేర్చుకుంటారని ఎద్దేవా చేశారు.ఈ రోజు భారతదేశ మొత్తం రాహుల్ గాంధీని చూస్తుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎలాగో క్యారెక్టర్ లేదని ప్రజలకు తెలిసిపోయిందని,రాహుల్ గాంధీ రేపు ఏం చేస్తారు అనేది దేశం మొత్తం ఎదురు చూస్తుందన్నారు. రాహుల్ గాంధీ దేశంలో ఎక్కడికి పోయినా రాజ్యాంగం వెంటబెట్టుకొని వెళ్తున్నారని, డిపెండింగ్ ద కాన్స్టిట్యూషన్ అని వారి మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు. ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే,ఎంపీ ఎవరైనా పార్టీ మారితే వారిపై అనర్హత వేటు తీసుకొస్తామని ఆ మేనిఫెస్టోలోని 22వ పేజీలో స్వయంగా రాహుల్ గాంధీ చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నానన్నారు.పార్టీ మారిన వారిపై తీసుకునే చర్యలపై రాహుల్ గాంధీ నిర్ణయం కోసం దేశం మొత్తం ఎదురు చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీగా ఉన్నప్పుడు దేశంలో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఒక్కో రాష్ట్రానికి ఒక్కో పాలసీ ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు.మూడు రాష్ట్రాల్లో మూడు విధానాలతో ఉండే పార్టీని జాతీయ పార్టీ అనడం కంటే సబ్ రీజియన్ పార్టీ అనడం సరైందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపాదించిన అవినీతి సొమ్ముతో పదిమంది ఎమ్మెల్యేలను 1000 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ రోడ్లమీద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తిరగనివ్వనని చెప్పిన ఎమ్మెల్యే దానం నాగేందర్ ను నెలరోజుల తర్వాత అదే రోడ్లమీద ఉరికించడం ఖాయమని అన్నారు.స్పీకర్ కూడా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని,స్పీకర్ తీసుకునే నిర్ణయంతోనే వారికి న్యాయస్థానాల మీద ఎంతవరకు గౌరవం ఉంటుందో తెలిసిపోతుందన్నారు.నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే సుమోటాగా స్వీకరించి న్యాయస్థానమే నిర్ణయం తీసుకుంటామని చెప్పిన విషయాన్ని కూడా గుర్తుంచు కోవాలన్నారు. ఉప ఎన్నికల సమయం ఎంత దూరంలో లేదని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కూడా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఇది బీఆర్ఎస్ పార్టీ విజయమని,అద్భుతమైన నిర్ణయం తీసుకున్న న్యాయస్థానానికి కూడా కృతజ్ఞతలు తెలుపుతు న్నానన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బీ.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు వివేకనంద పాల్గొన్నారు.



## రాబోయే గణేష్ నిమర్జనం ఏర్పాట్ల కొరకు.

కొడంగల్ మండల్ సెప్టెంబర్ 09 జనసముద్రం న్యూస్.

రాబోయే గణేష్ నిమర్జనం ఏర్పాట్ల కొరకు ఈరోజు పట్టణ ఎమ్మార్వో గారు సర్కిల్ ఇన్స్పెక్టర్ గారుఇరిగేషన్ డిఈ గారు మున్సిపల్ కమిషనర్ గారుకి, ఏఈ ఎలక్ట్రిసిటీ గారు కొడంగల్ సబ్ ఇన్స్పెక్టర్ గారు కొడంగల్ లోని గొల్ల కుంట దగ్గర నిమజ్జనా చర్యలకు ముందస్తుగా వారి పనులు ఏర్పాటు చేసుకోవడానికి సందర్శించడం జరిగింది,ఏర్పాటు కొరకు సందర్శించడమైనది.



## బజరంగ్ దళ్ వినాయకునీ అన్నదానం.

జనసముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి పట్టణంలో బజరంగ్ వ్యాయాంశాల యందు సందర్భంగా సోమవారం గంజు ఏరియాలో అన్నదాన కార్యక్రమం బజరంగ్ వ్యాయాంశాల ఆధ్వర్యంలో జరిగింది విగ్నేశ్వరుని పూజలు అందుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు గోరింకల శివశంకర్ ముత్యాల లక్ష్మీనారాయణ సరగడ్డ రాము సరగడ సీతారాం రెడ్డి రంగా కృష్ణ ఎండీ నజీర్. ఎండీ వాజీద్.పిట్టల బాలరాజ్ సరగడ్డ అమర్ గోమారు ఎల్లారెడ్డి సరగడ్డ కరణ్ భాస్కర్ వెంకటేష్ ఆంజనేయులు అన్నదాన కార్యక్రమం భాస్కర్ శ్రీకాంత్ అన్నదానం నిర్వహించారు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మన స్నేహ నగర్ గణేష్ మండపాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9 మహబూబాబాద్ జిల్లా టౌన్ పరిధిలో మన స్నేహ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే మూడో రోజు కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, కమిషనర్ రవీందర్ యాదవ్ మరియు డి ఈ ఉపేందర్ పాల్గొన్నారు. వారికి కమిటీ తరఫున ప్రసాదాలు మరియు శాలువాతో సత్కరించడం జరిగింది. కమిటీ సభ్యులు గోన శ్యామ్ రావు రవీందర్ రెడ్డి రాజేశ్వరరావు గోన శ్యామ్ రావు సోమేశ్వం రావు నలమాస కరుణాకర్ ,ఆకుల నవీన్, నలమాస విక్రమ్ ,సురేష్, ఆచియా నాయక్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఘనంగా సన్మానం

జన సముద్రం జిల్లా ప్రతినిధి:ఃరాజ్యసభ సభ్యులు మందడి అనిల్ కుమార్ యాదవ్ గారి పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం మరియు మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేశ్ యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శి నుచ్చు నాగయ్య చీమల కొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ అనిల్ కుమార్ యాదవ్ గారికి పుట్టినరోజు సందర్భంగా వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కామ్రేడ్ సుర్నపు సావిత్రి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9



మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత వార్డు కౌన్సిలర్ సుర్ణపు సోమయ్య, సతీమణి కామ్రేడ్ సుర్ణపు సావిత్రి చికిత్స పొందుతూ అపోలో ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు, వారి యొక్క పార్థివదేహానికి విప్లవ జోహార్లు అర్పించిన మహబూ బాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్ హైదరాబాదులోని పలు ఎన్జీవోస్ స్వచ్ఛంద సంస్థలతో వరద బాధితుల కోసం అత్యవసర మీటింగ్లో పాల్గొన్నటువంటి ఎమ్మెల్యే ఈ యొక్క విషయం తెలుసుకొని హుటాహుటిన మహబూబాబాద్ చేరుకొని కామ్రేడ్ సూర్ణపు సావిత్రి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోస్తూ దుఃఖించారు,ఎమ్మెల్యే మాట్లాడుతూ కామ్రేడ్ సావిత్రమ్మ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు, బడుగు బలహీన వర్గాల కోసం తన మాట ఒక తూటగా తన ప్రజాసేవే,జీవితంగా సుర్ణపు సోమయ్య ఆశయాల భాగస్వామిగా వారడిలో అడుగు వేస్తూ ప్రతిక్షణం వారికి చేదోడుగా వాదోడుగా ఉంటూ ప్రజా ఉద్యోగంలో తమకంటూ ఒక మంచి గుర్తింపు పొందినటువంటి దంపతుల మధ్య ఆ యొక్క దేవుడు ఇంత హఠాత్తుగా కామ్రేడ్ సావిత్రమ్మ ని తీసుకెళ్లి పోవడం చాలా బాధాకరమన్నారు వారి యొక్క సేవలు ప్రజా జీవితం చివరి స్థాయిగా నిలిచిపోతయని, ఎంతో మంచితనం సంపాదించుకున్నటువంటి సావిత్రమ్మ లాంటివారు ఇకముందు చూడబోమని సుర్ణపు సోమయ్య కుటుంబంతో ఉన్నటువంటి



అనుబంధం గత 15 నుండి 20 సంవత్సరాల నుండి కొనసాగుతుందని ఉమా మురళి నాయక్ మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు వారికి ఎంతో చేదోడుగా వాదోడుగా ఉంటూ నిత్యం వారికి సహాయకారాలను అందిస్తూ మంచిలో చెడులో ఉమా మురళి నాయక్ కి వెన్నంటే ఉంటూ ఎనలేని ఐదు సంవత్సరాలు మచ్చ లేకుండా నిజాయితీగా కొనసాగిందంటే అది ఒక్క సూర్నపు సోమయ్య కుటుంబం ద్వారానే అని వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి ,నాగయ్య సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు అజయ్ సారధి విజయ్ సారధి మహబూబాబాద్ ప్రస్తుత పలు వార్డుల కౌన్సిలర్లు,పోతరాజు రాజు, జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖలీల్ , వివిధ పార్టీల నాయకులు సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కార్యదర్శిలు, సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తాదిదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల స్థాయి అత్యవసర రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్, నిత్యం ప్రజల మధ్యలో ఉండండి ప్రజల కోసం పని చేయండి, ఆదమరిస్తే వేటు తప్పదు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9 మహబూబాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో మల్లీ పెట్టు కార్యాలయంలో భారీ వర్షం వరద ప్రవాహానికి నష్టపోయినటువంటి ప్రజలను రైతుల గురించీ సంబంధిత అధికారులతో అత్యవసర రివ్యూ మీటింగ్ పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ భూక్యా మురళి నాయక్ ఈ కష్ట కాలంలో ప్రతి అధికారి ప్రజలకు రైతులకు అండగా నిలవండి, నష్టపోయిన ప్రతి ఇంటి గడపకు వెళ్ళండి, వారి యొక్క సమస్యలను తెలుసుకోండి వారి యొక్క బాగోగులను నిత్యం పర్యవేక్షిస్తూ ఉండండి, ఇలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చూసుకోండి గ్రామంలో ఉన్నటువంటి రైతులు గాని నష్టపోయినటువంటి ప్రజలు గాని నాకు కాల్ ఫోన్ చేసి ఫిర్యాదు అయితే మాత్రం ఆ యొక్క గ్రామ అధికారుల పైన మండల అధికారుల పైన సీరియస్ యాక్షన్ ఉంటుందన్నారు, వారికి మెమోలు జారీ చేస్తామన్నారుఈ యొక్క కష్ట కాలంలో విధులకు రాకుండా ఉన్నటువంటి ప్రతి అధికారి పైన కచ్చితంగా చర్యలు ఉంటాయని , వారిని ఉపేక్షించబోనని గట్టిగా హెచ్చరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్క అధికారి అనగా వైద్యా, విద్యుత్, రెవెన్యూ, మిషన్ భగీరథ , అగ్రికల్చర్ , గ్రామ సెకరెట్రిలతో,ఈ సమావేశంలో మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి మహబూబాబాద్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో వర్షపాతం నమోదవడం భారీ వర్షాల వల్ల చెరువుల గొలుసు కట్టాలు తెగిపోవడంతో గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు అలాగే రైతులు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అలాగే వారు వారి యొక్క జీవన గమనాన్ని పూర్తిగా కోల్పోయారని, ముఖ్యంగా ఆలేరు, రాజుల కొత్తపెల్లి, రావిరాల, వి,ఎస్ లక్ష్మీపురం ,ముడుపుగల్, అయోధ్య, సీతారాంపురం లాంటి గ్రామాలలో చెరువు కట్టలు తెగిపోవడంతో రైతులు చాలా వరకు నష్టపోయారని వెంటనే వారిని ఆదుకునే విధంగా సంబంధిత అగ్రికల్చర్ ఏఈ గార్లు గాని డిఈ గార్లు గాని తక్షణమే రైతులతో మమేకమై ఎవరెవరికి ఏఏ రైతుకు ఎంతెంత నష్టం వాటిల్లిందో వెంటనే కలెక్ట్ చేసుకుని సరైనదే నివేదిక అందించాలని తక్షణమే వారికి ప్రభుత్వం నుండి నష్టపరిహారాన్ని అందించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు,వరదలతో నష్టపోయినటువంటి బాధితులు ఎద్లు గాని గొర్రెలు గానీ పంట పొలాలు గాని ఆస్తి నష్టంగానీ ఇతర నష్టాలని క్షుణ్ణంగా సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు ఎమ్మార్వోల , సంబంధిత ఏఈ తో డి ఈ గారితో సర్వే చేపించుకొని పూర్తి నివేదికను సమర్పించాల న్నారు ,మహబూబాబాద్ జిల్లాను రెడ్ అలర్ట్ గా ప్రకటించినందున ఇంకా కొన్ని రోజులు భారీ వర్షాలు కురిసే



అవకాశం ఉంది కాబట్టి మండలంలోని గ్రామస్థాయి నుండి మండల స్థాయి జిల్లా స్థాయి వరకు అధికారులు ప్రతి నిమిషం వారి యొక్క శ్రేయస్సు కోసం పనిచేసే ఈ యొక్క కష్ట కాలంలో వారిని ఆదుకునే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఎలాంటి సహాయక చర్యలు కావాలన్నా వెంటనే నా దృష్టికి తీసుకురావాలన్నారు, వరద బాధితుల కోసం ఎక్కడైనా వరదల్లో చిక్కుకున్న వారికోసం వెంటనే సంబంధిత పోలీసులకు ఫోన్ చేసి సమాచారం, అందించాలని ఎలాంటి ప్రాణా నష్టం ఆస్తి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు, గత కొద్ది రోజుల క్రితం మహబూబాబాద్ లో కురిసినటువంటి భారీ వర్షాలకు ట్రైన్లు రద్దుఅవ్వడంతో ఆ యొక్క ప్రయాణికులకు నిత్యవసర సరుకులను ఆహార పదార్థాలను అందించి వారికి భరోసనిస్తూ వారి యొక్క గమ్యస్థావరాలకు చేర్చే విధంగా వెంటనే సంబంధిత డిపో మేనేజర్లతో మాట్లాడి 76 బస్సులను ఏర్పాటు చేశామన్నారు సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ గారు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే వారు ముందుగా మహబూబాబాద్ జిల్లాలో వర్షాల వరద ప్రవాహం వల్ల పలు రైలు రద్దు చేసి స్టేషన్ లో నిలవడం జరిగింది వెంటనే ఎమ్మెల్యే గారు స్పందిస్తూ ఆ యొక్క కార్యకర్తలను నాయకులను ఆదేశాలిస్తూ వారిని ముమ్మరం చేస్తూ వారిని ఆదుకోవాలని వారు చేసినటువంటి ఈ యొక్క గొప్ప సహాయానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలను ఎమ్మెల్యే కి తెలియజేశారు అలాగే యొక్క వర్గ ప్రవాహం వల్ల రైల్వే ట్రాక్ తెగిపోవడంతో భారీగా నష్టపోయినటువంటి రైతులని ఆదుకోవాలని ఆ యొక్క రైల్వే డివిజనల్ మేనేజర్ కి విన్నవించారు వారు వెంటనే స్పందిస్తూ వారికి సహాయం చేసే విధంగా చర్యలు చేపడతామని సానుకూలంగా స్పందించారు.

# కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాళోజి 110వ జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9

మహబూబాబాద్ జిల్లా పట్టణ పరిధిలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాళోజి 110వ జయంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా డాక్టర్ డోలి సత్యనారాయణ., మైస నాగయ్య , శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ఉన్నటువంటి కాళోజి విగ్రహానికి డాక్టర్ డోలి సత్యనారాయణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజి తెలంగాణ ఉద్యమానికి మొదటి నుంచి తెలంగాణకు జరిగే అన్యాయాన్ని కవితల రూపంలో ప్రజల మధ్యకు తీసుకువచ్చి ఉద్యమానికి ఊపిరిలూది తెలంగాణ రావడానికి ముఖ్యకారకుడు అయ్యాడు. కవులు, కళాకారులు, మేధావులందరినీ ఏకం చేసి తన మేధస్సు ను ప్రపంచానికి తెలియజేసి ప్రజలకు జరిగే అన్యాయాలపై గొంతు ఎత్తి తెలంగాణ సాధనకు ప్రశ్నించే గొంతుక గా మారి ఉద్యమకారులు అందరికీ ఉత్సాహాన్ని ఇచ్చారు. కాబట్టి కాళోజి పేరున ఉన్నటువంటి మన కాళోజి వాకర్ అసోసియేషన్ కూడా ఆరోగ్య పరిరక్షణ తో పాటు జనంలో ఎలాంటి విపత్తులు వచ్చినప్పటికీ వాటన్నిటికీ మేమున్నామని వాకర్ అసోసియేషన్ సభ్యులు ముందుండి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం జయశంకర్ సార్ జయంతి సందర్భంగా పాఠశాల, కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీ విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. పాఠశాల స్థాయిలో కేజీబీవీ మైబాద్, గర్ల్స్ హై స్కూల్ మైబాద్, పానిని స్కూల్ మైబాద్



విద్యార్థులు, కళాశాల స్థాయిలో నలంద కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకోవడం జరిగింది. వారికి క్యాష్ ప్రైస్ మరియు మెమొంటోళ్లు ఇచ్చి సత్కరించడం జరిగింది. కాళోజి జయంతి సందర్భంగా డాక్టర్ మద్దెర్ల రమేష్ మరియు రఘునారాయణ గార్లకు కాలోజీ సాహిత్య పురస్కార అవార్డులు అందజేయడం జరిగింది. పై కార్యక్రమంలో కార్యదర్శి పెద్ది వెంకన్న, కోశాధికారి పట్టాభి లక్ష్మయ్య, సమన్వయకర్త సోమ విష్ణువర్ధన్, నలంద కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్ ,మద్దేర్ల రాజన్న ,పూజారి వెంకటేశ్వర్లు, మేడ వెంకట్, మధుసూదన్ రావు, తోడేటి వెంకన్న, దేవిడి మధుసూదన్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, కొడెం శ్రీనివాస్, నర్సింహారావు, రాచకొండ ఉపేందర్, పగడయ్య, మురళి, గోనే శ్యామ్ రావు, అవునూరి రవి, దేవ్ సింగ్, సోమ రవి, రంగినేని మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## మార్క్సిస్టు మావోపాధ్యాయుడు కామ్రేడ్ మావోను స్మరించుకుంటూ మరింత ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేద్దాం- సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9

మార్క్సిస్టు మావో ఉపాధ్యాయుడు కామ్రేడ్ మావో 48 వ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మావో జేడా%శీ%గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి .రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో మావో ఒకరు అన్నారు .చైనాలో భూస్వామ్య విధానాన్ని రద్దు చేయుటకు కామ్రేడ్ మావో నాయకత్వంలో సుదీర్ఘ సాయుధ పోరాటం జరిగింది అని అన్నారు .చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడంలో సోవియట్ యూనియన్ సహాయం తీసుకున్నాడు అని అన్నారు. చైనాలో మావో నాయకత్వంలో లాంగ్ మార్చ్ చేసి చరిత్రలో నిలుచున్నారు. విప్లవం విజయవంతమైన తర్వాత కూడా సాంస్కృతిక విప్లవాన్నీ కి పిలుపునిచ్చారు. పాత ఆచారాలు అలవాట్లు ఆలోచనలు సంస్కృతిలో తుది ముట్టించుట తీవ్ర కృషి చేశారు. చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాక మావో ప్రపంచమంతట ఆయన ఆలోచనలు సుపరిచితం ఆయన అని కొనియాడారు. మావో ఆలోచనలు ఆచరిస్తూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న డివిజన్ నాయకులు కామ్రేడ్ సామా పాపయ్య తెలబోయిన లక్ష్మయ్య పర్వత కోటేష్ జంగిలి సోమనర్సన్న అని సయ్యద్ నిజాముద్దీన్ బానోతు లచ్చిరాం సురేష్ యాకాత్రమం గువ్వ శీను, చిల్ల ఉప్పలయ్య పట్టాభి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.విప్లవ అభివందనాలతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ లింగన్న

## చాకలి ఐలమ్మ వర్ధంతి జయంతి కార్యక్రమాల్లో రజకుల కు ప్రాధాన్యత కల్పించాలి

### జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించి సంక్షేమ పథకాల అమలు చేయాలి

### -రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డే బోయిన శ్రీధర్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరి:- తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత స్వర్గీయ చాకలి ఐలమ్మ గౌతమ్ నిర్వహించే జయంతి వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షిస్తున్నామని ప్రతి కార్యక్రమంలో రజకుల నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డబోయిన శ్రీధర్ డిమాండ్ చేశారు.సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిగా చాకలి ఐలమ్మ వారసులైన రజకులకు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.చేతివృత్తులపై ఆధారపడి నేటికీ విద్య రాజకీయ ఉద్యోగ రంగాల్లో రంగాలలో అన్ని కులాల కంటే ఎంతో వెనుకబడిపోయారని రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు.చాకలి ఐలమ్మ వర్ధంతిని ప్రతి మండలంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గాజరాజు నరేష్,గట్టికొప్పుల శ్రీనివాస్,సిరికొండ శ్రీనివాస్,సత్యం తదితరులు పాల్గొన్నారు.



## జన్నారం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఇంట్లో చోరీ

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9 మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారింట్లో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఆదివారం రోజు రాత్రి 08:20 నిమిషాలకు రామ్ సింగ్ రాజ్ పురోహిత్ %ూ/శీ% ఫిరాజి, వయసు: 40 సంవత్సరాలు, కులం బ్రాహ్మణ, వృత్తి: ఎలక్ట్రికల్ అండ్ హార్డ్వేర్ షాప్, నివాసం జన్నారం అనునతడు తన కుటుంబ సభ్యులతో రాత్రి సమయంలో మంచిర్యాలకు వెళుతూ ఇంటికి తాళం వేసి వెళ్లి తిరిగి రాత్రి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులకు వేసిన తాళం పగలగొట్టి ఇంట్లో నుండి నాలుగు తులాల బంగారు అభరణాలు మరియు 30 తులాల వెండి గుర్తుతెలియని దొంగలు దొంగిలించినారని ఫిర్యాదు చేయగా ఎస్సై రాజ వర్ధన్ కేసు నమోదు చేసుకుని సంఘటన స్థలాన్ని క్లూస్ టీం తో పరిశీలించి కేసు విచారణ చేపట్టారు.

## జనసముద్రం న్యూస్ జర్నలిస్ట్ అశోక్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్



జనసముద్రం న్యూస్(సెప్టెంబర్ 9) హుజురాబాద్. ఎల్కతుర్తి మండల కేంద్రం లోని చింతలపల్లి గ్రామానికి చెందిన జనసముద్రం పత్రికేయులు హింగే అశోక్ హఠాత్ మరణం పట్ల హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వోడితల సతీష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు అందరితో కలిసి మెలిసి ఉండే మంచి మనస్తత్వం పాత్రికేయ వృత్తికి సరియైన నిర్వచనం అశోక్ అన్నారు ఆయన మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని ప్రగాఢ సంతాపం తెలిపారు వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్,సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి,మదన్మోహన్రావు, సాంబమూర్తి గౌడ్,సాతూరి చంద్రమౌళి ,ప్రదీప్ బాబు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు యూత్ నాయకులు,సంతాపం తెలిపారు.



## కాళోజి రచనలు, జీవిత చరిత్రను యువత అధ్యయనం చేయాలి - మైస శ్రీనివాస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9 మహబూబాబాద్ జిల్లా టౌన్ పరిధిలో టి పి టి ఎఫ్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి కార్యక్రమం టిపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు రచనలు, జీవిత చరిత్రను నేటి యువత అధ్యయనం చేయాలని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కాళోజి బ్రిటిష్ పరిపాలనకు అదేవిధంగా నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఎక్కుపెట్టి ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. కాళోజి మొదట విశాలాంధ్ర భావనకు అనుకూలంగా ఉన్నప్పటికీ సమైక్యాంధ్రలో తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని పసిగట్టి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కొరకు తన తుది శ్వాస విడిచే వరకు కృషి చేశారని తెలిపారు. ప్రజల భాషలో రచనలు చేసి తెలంగాణ భాషకు, యాసకు కాళోజి ఎంతో గుర్తింపును తీసుకొచ్చారని, ప్రజా కవిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, బలాస్తి రమేష్, మహబూబాబాద్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ లింగారెడ్డి, జిల్లా కౌన్సిలర్ ఉపేందర్, నాయకులు బి శంకర్,బి బాలరాజు తదితరులు పాల్గొన్నారు



## మండల గ్రామస్థాయి ఎన్నికలు బీసీ గనణ తర్వాతనే ఏర్పాటు చేయాలి -బీసీ నాయకులు కడార్ల నర్సయ్య

ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 9ఆదివారం జన్నారం మండలంలోని వాసవి నగర్ లో బీసీ నాయకులు కదర్ల నరసయ్య గారి ఆధ్వర్యంలో బీసీ నాయకులు సమావేశమైనారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిసి కేయూపిఎస్ ఉపాధ్యాయులు కదర్ల నరసయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ముందుకు వెళుతుందని భవిష్యత్తులో బీసీల ఐక్యత బలపడుతుందని బీసీలు రాజ్యాధికారానికి దగ్గరలో ఉన్నారని వారు తెలిపారు మరియు బిసి జన్నారం మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ మాట్లాడుతూ స్థానిక గ్రామస్థాయి మండల స్థాయి ఎన్నికలు బీసీ గణన తర్వాతే చేయాలి అని బీసీలకు ప్రత్యేకమైన బడ్జెట్ను ఏర్పాటు చేస్తూ చట్టసభలైన అసెంబ్లీ పార్లమెంటులలో రిజర్వేషన్ ప్రతిపాదికన అవకాశాలను ఎమ్మెల్యే ఎంపీలను కల్పిస్తూ స్థానిక ఎన్నికలను జనగణన ప్రతిపాదికన రిజర్వేషన్ ప్రకారంగా బీసీలకు న్యాయం జరిగే విధంగా 42% రిజర్వేషన్లు ప్రారంభిస్తూ 70% ఉన్న బీసీలకు రిజర్వేషన్ పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు ఇందులో పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు అప్పల జలపతి సంధ్య వేణి పవన్ కుమార్ మల్లేష్ రాజన్న రవి పలువురు పాల్గొన్నారు,



## ప్రజా కవి కాళోజీ నారాయణరావును ఆదర్శంగా తీసుకుందాం :- జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 9

ప్రజా కవి కాళోజీ నారాయణరావును ఆదర్శంగా తీసుకుందామని మంచిర్యాల జిల్లా జన్నారం మండల ప్రత్యేక అధికారి కిషన్, ఎంపీడీవో శశికళ, తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి సూచించారు. ప్రజా కవి కలోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో కాళోజి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వైసీపీ మూకలను తక్షణమే అరెస్ట్ చేయాలి..! - వడ్డెరలకు న్యాయం జరగాలి.

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 9, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.

మాచర్ల పట్టణంలో వడ్డెర కులస్తులను టార్గెట్ చేసుకొని వైసీపీ మూకలు రెచ్చిపోతున్నాయని మాచర్ల తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనని మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి, వడ్డెరలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక 2వ వార్డ్ లో వైసీపీ కి చెందిన కొంతమంది దుండగలు తెలుగుదేశం పార్టీకి చెందిన వడ్డెర సామాజిక వర్గం యువతను పరుష పదజాలంతో దూషించుకుంటూ, దాడులకు తెగబడటం హేయనీయమన్నారు. రాష్ట్రంలో వైసీపీ భూస్థాపితమైనా మాచర్లలో ప్రేరేపిత వైసిపి రౌడీ మూకలు అలజడులు సృష్టిస్తున్నారని ఆయన వాపోయారు. దాడి చేసిన వైసీపీ దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని పట్టణ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వడ్డెర కులస్తులు,వడ్డెర సామాజిక వర్గం యువత సోమవారం ధర్నా చేశారు.

## వరద బాధితులకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆహార పంపిణీ



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 9వరద బాధితులకు కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం లో పలు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆహార పంపిణీ చేశారు.రెండు వేల మందికి పులిహార ప్యాకెట్స్, వాటర్ బాటిళ్లు పంపిణీ చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ చెప్పారు. వరద బాధితులు ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పారు. పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయి దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు.రైతు సంఘంతన వంతు సహకారంగా ఆహార పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.



## జగన్ వికృత రాజకీయానికి తెలుగుజాతి ఎంతో నరకాన్ని చవిచూసింది : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 9, పల్నాడు జిల్లా, మాచర్ల. జగన్ వికృత రాజకీయానికి తెలుగుజాతి ఎంతో నరకాన్ని చవిచూసిందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. 40 ఏళ్ల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిస్వార్ధ ప్రజాసేవకై అంకితమై కోట్లాది కుటుంబాల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కుట్రలతో జైలు పాలు చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని ఆయన అన్నారు. ఆనాడు జగన్ వికృత చేష్టలను తెలుగు ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరని ఆ సంఘటనతో తెలుగు ప్రజలు నియంత పాలను చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ గెలుపు తమ గెలుపుగా భావించి అహర్నిశలు శ్రమించి తెలుగుదేశం పార్టీకి భారీ విజయాన్ని అందించారని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతకు సైతం పనికిరాడనే విధంగా తీర్పు ఇచ్చి 11 సీట్లకే పరిమితం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన అఖండ మెజారిటీలతో గెలుపును తమపై ఉంచిన బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ప్రజలకు నిస్వార్థపూరితంగా సేవ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నాడని అన్నారు. గతంలో రాష్ట్రంలో నెలకొల్పిన పరిశ్రమలు నియంత పోకడలను భరించలేక రాష్ట్రం నుంచి వెను తిరిగాయని తిరిగి వాటిని రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ముందున్న లక్ష్యమన్నారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది.

### పంట నష్ట అంచనాలను త్వరితగతిన పూర్తిచేయాలి

### పెదపాడు మండలంలో పంట నష్టా నమోదును పరిశీలించిన జాయింట్ కలెక్టర్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్రె సెప్టెంబరు 9 వరదలు, భారీ వర్షాలు మూలంగా నమోదు చేస్తున్న పంట నష్ట అంచనాల వివరాలను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు.సోమవారం పెదపాడు మండలం సత్యవోలు, నాయుడుగూడెంలలో పంట నష్టం నమోదు వివరాల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ పంటదెబ్బతిన్న రైతులు ఎవ్వరూ అధైర్యపడోద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భారీ వర్షాలు, వరదలు మూలంగా సేకరిస్తున్న పంట నష్ట అంచనాల వివరాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సంబంధిత వివరాలు రేపటి సాయంత్రంలోగా ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందన్నారు. పంట నష్టాలను ఏవిధంగా నమోదు చేస్తున్నారో జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఖరీఫ్ ఈ-పంట ఏమేర నమోదైయింది వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్బంగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా మాట్లాడుతూ ఈ-పంట నమోదులో ఏలూరు జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని వివరించారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా, అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బారావు, తహశీల్దారు ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## ఇసుక రవాణ చేసే వాహనాలను ఆన్ లైన్ ద్వారా తక్షణమే రిజిష్టర్ చేసుకోవాలి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 9

ఈనెల 11 నుంచి కొత్త మార్గదర్శకాల మేరకు ఉచిత ఇసుక సరఫరా..పారదర్శకంగా ఇసుకు సరఫరాకు అన్ని ఏర్పాట్లు...జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఏలూరు, సెప్టెంబరు,9:ఇసుక రవాణాచేసే వాహనాలను ఆన్ లైన్ ద్వారా సోమవారం సాయంత్రం నాటికి రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా ఇసుక సమన్వయ శాఖల అధికారులు, లారీ యజమానులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాలసీపై అవగాహన కలిగించారు. సెప్టెంబరు 11 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత ఇసుక విధానంలో కొత్త మార్గదర్శకాల మేరకు పంపిణీ విధానం ఉంటుందన్నారు. పూర్తి పారదర్శకత, జవాబుదారీ తనంతో ఉచిత ఇసుక పంపిణీ జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆన్ లైన్ ద్వారా లారీ యాజమాన్యాలు తమ వాహనాలను రిజిష్టర్ చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంత వరకు 60 వాహనాల రిజిస్ట్రేషన్ జరిగిందని, మిగిలిన వాహనాల రిజిస్ట్రేషన్ కూడా సోమవారం సాయంత్రం నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. నూతన ఇసుక విధానం ప్రజలకు మేలు జరిగేలా ట్రాన్స్ ఫోర్టర్లు సహకరించాలన్నారు. అదే విధంగా ట్రాన్స్ ఫోర్టర్లకు అవసరమైన సహకారాన్ని కూడా అందిస్తుందన్నారు. లారీ టిప్పర్ల కెపాసిటీని బట్టి ధరలు నిర్ణయించజడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడా అక్రమ ఇసుక రవాణాకు తావులేకుండా ట్రాన్స్ ఫోర్టర్లు సహకరించాలన్నారు. ప్రస్తుతం గరిష్టంగా రోజుకు 20 టన్నుల వరకు ఒక వ్యక్తికి ఇవ్వడం జరుగుతుందని జిల్లాలో సరాసరి రోజుకు వెయ్యి మెట్రిక్ టన్నులు బుకింగ్ జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా లారీ యజమానులు ఉచిత ఇసుక రవాణాకు సంబంధించి రవాణా చార్జీలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సంబంధించిన ప్రతిపాధనలను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని వారికి కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక రవాణాకు వాహనాల రవాణా చార్జీలను రాష్ట్రమంతటా ఒకే విధంగా ఉండేలా ప్రభుత్వం నిర్ధారిస్తుంది. జిల్లాలో మరిన్ని ఇసుక డిసీల్టింగ్ చేపట్టేందుకు సంబంధించిన ప్రతిపాదనలను సమావేశం



ఆమోదించారు. జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసే సిబ్బంది అందరికి నూతన విధానంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ నుంచి కొత్త ఇసుక పాలసీ విధానంలో అమలు చేయవల్సిన విధి విధానాలను వివరించారు. మొబైల్ ఫోన్లు, పిఓఎస్ ప్రింటర్లు, సిమ్ కార్డులు, ప్రోక్యూర్ మెంట్, ఇసుక పంపిణీకి సంబంధించి ఫిర్యాదుల నమోదుకు ఇ-మెయిల్ అడ్రస్, కంట్రోల్ రూం నెంబరు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. సమావేశంలో మైనింగ్ డిడి రవికుమార్, ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, డిపివో టి. శ్రీనివాస విశ్వనాథ్, కాలుష్యనియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు, ఆర్టిఓ శ్రీహరి, వ్యవసాయ శాఖ జాయింట్ డెరైక్టర్ హబీబ్ భాష,ఇరిగేషన్, సెబ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల పట్ల గంకల కవిత అప్పారావు ఆకస్మిక పర్యటన

**ఇందిరా నగర్ -1,ఇందిరా నగర్ -2 ప్రాంతంలో గంకల ప్రత్యేక పర్యటన**

**అకాల వర్షాలపై వార్డులో ప్రమాద స్థాయిపై ఉన్నత అధికారులతో పర్యటన చేసిన గంకల**

**కొండవాలు ప్రాంతాలలో పలు సంఘటనలపై పునరుద్ధరణ పనులు చెప్పడతామని హామీ ఇచ్చిన గంకల**

జనసముద్రం న్యూస్, కంచరపాలెం,విశాఖపట్నం,9సెప్టెంబర్

గత నాలుగు రోజులు నుంచి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలు పట్ల గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డు పరిధిలో గల కొండ వాలు ప్రాంతం ఇందిరా నగర్ -1,ఇందిరా నగర్ -2 ప్రాంతంలో అకాల వర్షం పట్ల 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు సోమవారం నాడు పర్యటన చేసి ప్రజల యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.అకాల వర్షాలకు కొండ ప్రాంతం ఆనుకొని ఉన్న ఇండ్లను నేరుగా వెళ్లి గమనించి సమస్యలపై సమీక్షా నిర్వహించి అధికారులతో మాట్లాడి పలు సమస్యలు పరిష్కారం చూపమని అన్నారు.ఈ సందర్భంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పై లోతట్టు ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం అధికమైందనీ వీటి వలన స్థానికులు సమాచారం మేరకు వార్డులో పలు ప్రాంతాలు పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా ఇందిరా నగర్ -1,ఇందిరా నగర్ -2లో గోడ కూలి రహదారి మూసుకుపోవడంతో ఇబ్బందికర సంఘటనలను ఎదుర్కొంటున్నటువంటి ఇండ్లలో ఉన్న ప్రజలను గంకల కవిత అప్పారావు అప్రమత్తం చేసారు.ఈ సందర్భంగా గంకల మాట్లాడుతూ 48వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుందని,వార్డు అభివృద్ధి కోసం జీవీఎంసీ కౌన్సిల్ లో వార్డు కార్పొరేటర్ గా పోరుబాట చేస్తూ వార్డు అభివృద్ధికి నిధులు తేవడం జరుగుతుందని, ఇందులో భాగంగా వార్డులో అకాల వర్షాలు పట్ల జరిగిన ఆస్థి నష్టం,పారిశుధ్య సమస్యపై హుట హుటిన వార్డులో ఇబ్బందిగా ఏర్పడేటువంటి ఇండ్లలో ఉన్న ప్రజలను అప్రమతం చేయడం జరిగిందని ఇందిరా నగర్ -1,ఇందిరా నగర్ -2లో గోడ కూలి రహదారి మూసుకుపోవడంతో ఇబ్బందికర సంఘటనలను ఏర్పడడం పట్ల అధికారులతో చర్చించి తక్షణమే పర్యటన చేసి అధికారులతో కలిసి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తతో వ్యవహరించేలా చూడాలని అధికారులను కోరారు.వర్షం ముప్పు తగ్గగానే మరి కొన్ని చోట్ల త్వరలో రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తామని గంకల కవిత అప్పారావు హామీ ఇచ్చారు.వార్డులో నిరంతరం పర్యటన చేస్తూ అధికారులతో సంప్రదించి వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న గంకల కవిత అప్పారావు వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు కృషి పట్ల ఇందిరా నగర్ -1,ఇందిరా నగర్ -2 గ్రామస్తులు అభినందనలు తెలిపారు.





## నాదెండ్ల సుబ్బలక్షమ్మ జ్ఞాపకార్ధం నూతన వస్త్రాలు, కాస్మాటిక్స్ చార్జి అందించిన మనవరాలు పల్లవి, చాముండేశ్వరి.

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 09.ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు గ్రామపంచాయతీ ఐలరాజు పల్లె వాస్తవ్యులు కీర్తిశేషులు నాదెండ్ల సుబ్బలక్షమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు నాదెండ్ల హరిబాబు ఎన్.ఆర్.ఐ, వారి కుమార్తె నాదెండ్ల లక్ష్మీదేవి వారి మనవరాలు పల్లవి, చాముండేశ్వరి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి చిన్నారులకు, వృద్ధులకు, దివ్యాంగులకు మరియు బాల బాలికలకు నూతన వస్త్రాలు అందించి ఆనంద నిలయంలో అందరికీ కాస్మాటిక్స్ నిమిత్తం ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున దాదాపు 80 మందికి నగదు సహాయం మరియు నూతన వస్త్ర సహాయం అందించి గొప్ప మానవత్వం చాటుకున్నారు. ఇలాగే సేవాభావముతో సమాజంలో ప్రతి ఒక్కరు పెళ్లిరోజులు, పుట్టినరోజులు మరి ఏ ఇతర కార్యక్రమాలైనా ఒక వారం రోజులు ముందు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి అన్నదానం జరిపించు గొప్ప అవకాశం జీవనజ్యోతి ఆనంద నిలయం వారు కల్పిస్తున్నారు. సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ 9703105755, 9014184279, 9030068619, 8688069374, 850 100 5384.



## ముగ్గురు ఎస్ఐలపై వేటు వేసిన..... జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జిన్ న్యూస్ సెప్టెంబర్ 9 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా, రాయచోటి ఏస్పీ కార్యాలయం లో ఆదివారం ఏస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకరులతో మాట్లాడుతు, విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ములకలచెరువు ఎస్ఐ గాయత్రీ, తంబళ్లపల్లె ఎస్ఐ లోకేష్‌రెడ్డి, ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్‌లపై క్రమ శిక్షణా చర్యలు కోసం రాజంపేట డీఎస్పీ కార్యాలయానికి లోకేష్‌రెడ్డి,.... రాయచోటి డీఎస్పీ కార్యాలయానికి గాయత్రీ...మదనపల్లె డీఎస్పీ కార్యాలయానికి దిలీప్‌కుమార్‌లను.... అటాచ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేసినమన్నారు. అని చెప్పకు వచ్చారు..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం 10 సెప్టెంబర్,2024

## యర్రబాలెం లో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకొని కొబ్బరి కాయ కొట్టిన గౌతమ్ రెడ్డి




జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 9, పల్నాడుజిల్లా, మాచర్ల నియోజకవర్గం,వెల్దుర్తి మండలం.
మండలంలోని యర్రబాలెం గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద కు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి సోమవారం రావటం జరిగింది. ఈసందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు గౌతమ్ రెడ్డి కి అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఆయన వినాయకున్ని దర్శించుకొని కొబ్బరి కాయ కొట్టడం జరిగింది. ఈసందర్భంగా జనసేన నాయకులు ఏర్పాటు చేసినఅన్నదానకార్యక్రమాన్నిగౌతమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యర్రబాలెం జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## లంచం తీసుకోవడంలో ఈ "ఎమ్మార్వో" దిట్ట...??

- ఇటువంటి ఎమ్మార్వో కి..!! ఇప్పుడున్న గవర్నమెంట్.. ప్రమోషన్ ఇవ్వడం...!! వినడానికి విడ్డూరంగా ఉంది..
- లంచం పుచ్చుకుని... "తాసిల్దార్ " వైసిపి కార్యకర్తకు ఆన్లైన్ చేశారు...?? బాధ్యుడు గానుగపెంట శివయ్య...!!
- లంచం తీసుకునే ఇటువంటి వారిని, దేశ ద్రోహులుగా ముద్రించబడతారో...?? లేదా దేశ అభివృద్ధికి పాటుపడేవారు...!! అనే బిరుదును మీరే నిర్ణయించండి అయ్యా...!!
- అంటున్న బాధితుడు గానుగపెంట శివయ్య...



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 9 జనసముద్రం న్యూస్:
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని పెనగలూరు మండలం లో వైసిపి పార్టీకి చెందిన కార్యకర్త కుటుంబం నుండి తమ భూమిని కాపాడాలని... టిడిపి నాయకులు గానుగపెంట శివయ్య మీడియా వేదికగా అధికారులను కోరుతున్నారు, పెనగలూరు మండలం సింగారెడ్డి పల్లి గ్రామం సర్వేనెంబర్ 739 /3 లో గల3.50 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న భూమిని లక్ష రూపాయలకు తాకట్టుపెట్టి బ్రతుకుతెరువు నిమిత్తం కువైట్ కి వెళితే తిరిగి వచ్చేసరికి, పెనగలూరు తాసిల్దార్గా విధులు నిర్వహిస్తూ!! ... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల అండదండలతో "ఆర్టీసీ ఉద్యోగి" అయిన తిప్పన రామచంద్రయ్య తన కొడుకు తిప్పన అరుణ్ కుమార్ పేరుతో రెవిన్యూ యంత్రాంగం తాసిల్దార్... ఆర్ ఐ మరియు విఆర్ఓ అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్నారని అన్నారు... మామూళ్ల మత్తులో ఆర్టీసీ ఉద్యోగి రామచంద్రయ్య కొడుక్కి పట్టా చేశారని... బ్రతుకుదురు నిమిత్తం కువైట్ కి వెళ్తే తన అనుమతి లేకుండానే ఆన్లైన్ ఎక్కించడం చూసి ఆశ్చర్యానికి గురిచేసిందని పెనగలూరు మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గానుగపెంట శివయ్య మీడియా ముందు వాపోయారు... అక్రమంగా మామూలు మత్తులో పట్టా చేసిన తాసిల్దారు పై ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి తన భూమిని తనకు ఇప్పించాలని గానుగపెంట శివయ్య మీడియా వేదికగా అధికారులను కోరారు ఇటువంటి తప్పు దోవలకు లంచాలకు పాల్పడుతున్న రెవిన్యూ వాళ్ళని దేశద్రోహులుగా ముద్రించి వారిని శిక్షించాలని అంతేకాక ఇటువంటి పనికిమాలిన పనులకు పాల్పడినటువంటి వైసీపీ నాయకుడ్ని శిక్షించి నాకు న్యాయం చేయవలసిందిగా కలెక్టర్ వారిని మరియు జెసి గారిని మరియు ఆర్డీవో వారిని చేతులు జోడించి నమస్కరిస్తూ మీ మీడియా ముందు ప్రాధేయ పడుతున్నారు... అంటూ భావోద్వేగం చెంది చింతిస్తూ చెప్పు కొచ్చాడు..

## జివిఆర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు 5వందల ఆహార ప్యాకెట్ల పంపిణీ




జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.09.
ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేస్తున్న సేవల స్ఫూర్తితో..... బాధితులకు సహాయం చేస్తున్నాం: సొసైటీ చైర్మన్ గోకరకొండ బలరాం
జివిఆర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహార ప్యాకేట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు టిడిపి, జనసేన పార్టీ నాయకులు సొసైటీ అధ్యక్షుడు గోకరకొండ బలరాం చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.
బుడమేరు వరద ప్రభావంతో ముంపు ప్రాంతాల ప్రజలకు జివిఆర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 5వందల ఆహార ప్యాకెట్లను సోమవారం సమకూర్చారు. విపత్కర పరిస్థితుల్లో పెద్ద మనసుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బలరాం ను టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య,జనసేనా నాయకులు కొనకేశవ అభినందించారు. వరద బాధితులకు అండగా గత వారం రోజులుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేస్తున్న సేవల నుండి స్ఫూర్తి పొందిన తాము ప్రజల సహాయార్థం నేడు ఆహారాన్ని అందిస్తున్నామని సొసైటీ చైర్మన్ బలరాం అన్నారు. భవిష్యత్తులోమరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి గగారిన్, జనసేన నాయకులు పెద్ది కిషోర్,కోయిలాపు రాము, వాడరేవు రఘు, అడ్డాల నాని ఏలూరు వీరయ్య, గుడివాడ ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు గోకరకొండ హరి,గోకరకొండ బాబి ,అడపా రవికిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన.

**- కాలువలు,డ్రైన్లలో నీటి ప్రవాహా అడ్డంకులను యుద్ధ ప్రాతిపదిగిన తొలగించాలంటూ అధికారులకు ఆదేశాలు....**
**- మారుమూల ముంపు ప్రాంతాలకు సైతం వెళుతూ.... ప్రజల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించిన ఎమ్మెల్యే రాము.....**
**- వరద పెరుగుతుండడంతో అనమనపుడి ప్రజలను సురక్షిత ప్రాంతాల తరలింపుకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే....**
**- ప్రజల బాధలు తెలుసుకొని.... వారికి ధైర్యం చెప్పడానికే పర్యటనలు చేస్తున్నా: ఎమ్మెల్యే రాము**
**- నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే బాధ్యత నాది.... అందరూ బాగుండాలనేదే నా తాపత్రయం**




జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.09.
నందివాడ మండలంలో వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటనలు కొనసాగుతున్నాయి. ప్రతి ముంపు గ్రామానికి వెళుతూ....బాధిత ప్రజలకు ఎమ్మెల్యే రాము మనోధైర్యం కల్పిస్తున్నారు.
అధికారులు, పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక బస్సులో మండలంలోనిముంపుగ్రామాలైనతమిరిశ,అనమన పూడి, శంకరంపాడు, పోలుకొండ గ్రామాల్లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే రాము పర్యటన చేపట్టారు. మండలంలోని ముంపు ప్రాంతాల ప్రజలకు చేసే సహాయ కార్యక్రమాలపై బస్సులోనీ పార్టీ నేతలకు ఎమ్మెల్యే రాము దిశా నిర్దేశం చేశారు.
పర్యటనలోభాగంగాఎక్కడికక్కడప్రజలురైతులతో.... ఎమ్మెల్యే రాము రోడ్లపైనే సమావేశం అవుతూ.... ప్రజల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.
తమిరిస గ్రామంలోనీ డ్రైన్లు, పంట కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న సమస్యలను రైతులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ మరియు డ్రైనేజీ శాఖల అధికారులకు ఫోన్లు చేసి యుద్ధ ప్రాతిపదికన కాలువల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ ఆదేశించారు.
అనమనపూడిగ్రామంలోకివరదఉధృతిపెరుగుతుండ డంతో...ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లను ఎమ్మెల్యే రాము ఆదేశాల మేరకు అధికారులు చేపట్టారు.
వాహనాలు వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు సైతంమోటార్ బైక్ మరియు నీళ్లలో నడుచుకుంటూ వెళ్తున్నఎమ్మెల్యే రాము..... ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. వరద ఉధృతినీ దృష్టిలో ఉంచుకొని కాలువల్లో నీరు దిగువకు ప్రవహించేలా చర్యలు చేపడుతున్నామని రైతులకు తెలియజేశారు.
పర్యటనలో భాగంగా చంద్రయ్య డ్రైన్ లో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాము.... ఎగువ నుండి వస్తున్న వరద నీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమైన చంద్రయ్య డ్రైన్ లో నేటి ప్రవాహ వివరాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలంటూ అధికారులకు ఆదేశించారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ**
వర్షాల ప్రభావం, ఎగువ నుండి వస్తున్న వరద నీటి వల్ల మరో రెండు రోజులు ముంపు సమస్య కొనసాగుతుందని.... ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల బాధలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పడానికే తాను ముంపు గ్రామాల్లో పర్యటిస్తున్నాననీ ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రతి ఒక్కరిని వచ్చి కలవలేకపోయినా.... నష్టపోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందించే బాధ్యత నాదని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ బాగుండాలనేదే నా తాపత్రయమని ఈ సందర్భంగా రాము అన్నారు.
మధ్యాహ్నం నుండి రుద్రపాక, గాజులపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే రాము పర్యటించనున్నారు.
ఎమ్మెల్యే రాము పర్యటనలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు దానెటి సన్యాసిరావు, టిడిపి నేతలు ఉప్పల వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ రవి,కొల్లి పెదబాబు, తమ్మారెడ్డి శీను, కరుణాకరరావు, సాయి గంగరాజు, తోట నాగరాజు, కృష్ణయ్య, మురళి, తిరుమలరెడ్డి ఎంపీ, సుబ్రమణ్యం, రెవెన్యూ మరియు పలు ప్రభుత్వ శాఖల యంత్రాంగం, పోలీసులు, పలు గ్రామాల పెద్దలు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## కలకుర్రులో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఏలూరు ఆర్డిఓ.



జనసముద్రం, ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 9 ఏలూరు, సెప్టెంబరు, 9...ఏలూరు రూరల్ మండలం కలకుర్రు గ్రామాన్ని సోమవారం ఏలూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్ కె ఖాజావలి సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు బియ్యం, పంచదార, వంటనూనె, ఉల్లిపాయలు, కందిపప్పు, బంగాళదుంపలు పంపిణీ చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేయడంతోపాటు బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు సహాయ చర్యలు నిర్వహిస్తున్నామన్నారు. ఏలూరుడివిజన్ 7 పునరావాస కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వరద బాధితులసహాయార్థం సీఎంచంద్రబాబునాయుడుకి ఎమ్మెస్సార్ కుటుంబ సభ్యులు రెండు లక్షలురూపాయలుఅందజేత

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల సెప్టెంబర్ 9: ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎంతో భయానిక పరిస్థితుల్లో ఉండడానికి ఇల్లు వస్తువులు ఆహార కొరత తో ఇబ్బంది పడుతున్న విజయవాడ వరద బాదితుల కుటుంబాలకు సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకుఎల్ఎన్పిఎంజె మొగతడకల శ్రీనివాసరావు (ఎమ్మెస్సార్) , సంజీవ్ , ఓం ప్రకాష్ 2,00,000/- రెండు లక్షల రూపాయలు చెక్కును. సీఎం చంద్రబాబు బాబు కి అందించటం జరిగింది .ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల గ్రామ కూటమి ప్రభుత్వం తెలుగుదేశం నాయకులు కుటుంబంతో పాటుగా .చిన్న తరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు,



విజయవాడ నగర ఎంపీ కేశినేని చిన్ని , ద్వారకాతిరుమల గ్రామపంచాయతీ పాలక సభ్యులు.పాకనాటి శేషు , తేలు భరత్కుమార్.పలువురుకూటమినేతలుపాల్గొనడంజరిగింది

## వరద బాధితులకు అండగా కదిలొచ్చిన రాయచోటి ప్రయివేట్ విద్యాసంస్థలు వ్యాపారస్తులు



రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 9
ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి పిలుపుమేరకు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారబించిన మంత్రి సోదరుడు మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జలవిలయంతో అల్లాడిన విజయవాడ వరద బాధితులను తమ వంతు ఆదుకునేందుకు రాయచోటి ప్రాంతానికి చెందిన ప్రయవేట్ విద్యాసంస్థలు, వ్యాపారస్తులు, వివిధ వర్గాల ప్రజలు మానవత్వంతో ముందుకు వచ్చి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చాయి. ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి పిలుపుమేరకు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం రాయచోటి పట్టణంలోని ఎస్ వి విద్యామందిర్ ప్రాంతంలో మంత్రి సోదరుడు మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వరదబాధితులను మానవత్వంతో దాతలు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ తరుణంలో ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి పిలుపుమేరకు విరాళాల సేకరణచేపట్టడంఅభినందనీయం,ఆదర్శనీయమన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి కన్వీనర్ డా పి మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ వరదలతో సర్వస్వం కోల్పోయిన బాధితులను చేయి చేయి తోడుగా నిలుద్దామన్నారు. శ్రీ లేఖ గార్మెంట్స్ ప్రొఫరైటర్ పుష్పరాజు రూ 50 వేలు విలువ చేసే నూతనవస్త్రాలునుఅంధించడంఅభినందనీయమన్నారు. దాతలు విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విరాళాల సేకరణ కార్యక్రమం పట్టణంలో కొత్తపేట, బస్ స్టాండ్,బ్రాహ్మణ స్ట్రీట్,కంసల స్ట్రీట్,గాంధీ బజార్ లలో కొనసాగింది.
ఈ కార్యక్రమంలో ఎస్ డి ఎచ్ ఆర్ విద్యాసంస్థల అధినేత హరినాధ రెడ్డి, ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా సుధాకర్ రెడ్డి, ఎస్ వి విద్యామందిర్ రమణా రెడ్డి,సందీప్ స్కూల్ వెంకట్రామి రెడ్డి, వైవి నాగిరెడ్డి డిగ్రీ కళాశాల జయప్రకాష్ రెడ్డి, రెయిన్ బో స్కూల్ వెంకట్రామి రెడ్డి,నాగేశ్వర రావు, కరెస్పాండెంట్ లు వెంకట్రామి రెడ్డి, కరెస్పాండెంట్ లు కిషోర్ కుమార్,ఇషాక్,నిస్సార్,ప్రభాకర్, సురేంద్ర,అల్లా బక్ష్ , జాఫర్ ,రఘు, ప్రయివేట్ విద్యాసంస్థల అసోసియేషన్ రెడ్డెప్ప రెడ్డి,సరెడ్డి రాజారెడ్డి,రోటరీ క్లబ్ కృష్ణదేవరాయులు,గార్మెంట్ అసోసియేషన్ జోషీ పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి మహోత్సవం



రామపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 9
రామాపురం మండలం సరస్వతి పల్లె హరిజనవాడలో ఘనంగా వినాయక చవితి ఉత్సవం తెలుగుయువత మండలవైస్ ప్రెసిడెంట్ పిల్లిండ్ల మహేష్ గ్రామ నాయకుడుపిల్లిండ్లసుబ్బారాయుడు,పూజారి వెంకటరమణ ,ఆలయకమిటీచైర్మన్ పిల్లిండ్ల లక్షుమయ్య, రెడ్డయ్య ,రెడ్డయ్య,రెడ్డిభాస్కర్,ఆదినారాయణ ,రమణయ్య,వినాయక విగ్రహం దాతలు బాలిపోగు రమణయ్య కుమారుడు బాలిపోగుశ్రీమధుబాబుశ్రీమతిరెడ్డిశ్వరమ్మకుమారుడువెంకట విలాస్ వినాయక భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నిమజ్జనం మహోత్సవంలో... పాల్గొన్న భక్తులు.. అప్రమత్తంగా ఉండాలి....


### టపాకాయలు కాల్చడం లోను... చెరువులు వద్ద, కుంటల వద్ద, జాగ్రత్త వహించాలి..



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 9 జనసముద్రం న్యూస్
రైల్వే కోడూరు నియోజకవర్గం లోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిమజ్జనం మహోత్సవంలో పాల్గొనే భక్తులకు ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువత నీటి కుంటల దగ్గర, చెరువులలో, టపాసులు కాల్చడంలో అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండా ఆయా ప్రాంతాల్లో నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు రైల్వే కోడూరు టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి గారి తనయుడు తెలుగుదేశం యువజన నాయకుడు "ముక్కా సాయి వికాస్ రెడ్డి" ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తెరిపిచ్చిన వర్షం ప్రజలు జాగ్రత్తగా వుండాలి అని చెబుతున్న ప్రభుత్వ సిబ్బంది ముప్పు తొలగలేదంటున్న వాతావరణ అధికారులు






జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,సెప్టెంబర్9, గత 2 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఇబ్బందులు పడిన విశాఖ నగర జిల్లా ప్రజలు సోమవారం ఉదయం 8 గంటలనించి వర్షం తెరిపి ఇవ్వడం తో ప్రజలు కొంతమేర వూపిరి పిల్చుంటున్నారు,,7వ తారీఖు మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణం గా వినాయకచవితి పూజ కార్యక్రమాలకు త్రీవ్రా ఆటంకం ఏర్పడింది అని గణేష్ ఉత్సవాల కమిటీ నిర్వాహకులు చెబుతున్నారు,,ఆదివారం ఉదయం 7గంటలనించి 10 గంటల మధ్యలో విశాఖ నగరంలోని కొన్ని ప్రాంతాలలో గంగుల గెడ్డ, యెర్రీ గెడ్డ ,షీలా నగర్ గెడ్డ లా పరిసర ప్రాంతాల్లో నీరు కొంత మేర నిలిచిపోవడం తో ప్రజలు త్రీవ్ర ఆందోళన చెందారు,,వన్ టౌన్, చవులమదుమ్,రైల్వే న్యూకోలనీ,శీలనగర్, శ్రీహరి పురం ప్రాంతాల్లో నీరు కొంత మేర రోడ్లపై నుంచి ప్రవహించడం తో ప్రజలు ఇబ్బందులు పడ్డారు,,యెర్రు గెడ్డ పోర్ట్ ముఖ ద్వారం వద్ద, గంగుల గెడ్డ,పోర్ట్ ముఖ ద్వారం వద్ద,నెవల్ డాక్యర్డ్ బ్రిడ్జి ముఖద్వారం వద్ద ఇనుప మెస్సులను పోర్ట్ అధికారులు ఎత్తివేయడం తో వర్షం నీళ్ళు ఎక్కడ నిలవ వుండకుండా డైరెక్టుగా సముద్రం లోకి వెళ్లిపోవడం తో ఎక్కడ ప్రజలు ఇబ్బందులు పడలేదు,,ముఖ్యంగా జ్ఞానాపురం ప్రజలు,వన్ టౌన్ ప్రాంత ప్రజలు ,రైల్వే న్యూకోలనీ ప్రాంత ప్రజలు,షీలనగర్ ప్రాంత ప్రజలు పోర్ట్ అధికారులు గేట్లు ఎత్తడం వలన పెను విపత్తు తప్పింది అని చెబుతున్నారు,,తమ యొక్క ప్రాంతాలు వర్షాపు నీటిలో మునిగిపోయి తమంత త్రీవ్రమైన ఇబ్బందులు పడేవారమని చెబుతున్నారు,, ప్రస్తుతానికి వర్షం తెరిపి ఇచ్చిన ఇంకా తుఫాన్ ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు,, భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు,, ఉభయ గోదావరి జిల్లాల నుంచి వెస్ట్ బెంగాల్ గోపాల్ పూర్ వరకు ఉపరితలా అవర్తనం వ్యాపించి ఉంది,,పూరి వద్ద తుఫాన్ తీరాన్ని దాటే అవకాశం వుంది ,అని ఛత్తీస్గఢ్ వైపుగా ప్రయాణించి బలహీనపడే అవకాశం వుంది అని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు,,ప్రజలు అప్రమత్తం గా వుండలనీ భారీ వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రబలే అవకాశం వుంది అని వైద్య ఆరోగ్యశాఖదికా రులు చెబుతున్నారు,,

# అల్లూరి జిల్లాలో తుఫాను ప్రభావం వలన కురిసిన వర్షానికి పొంగిన వాగులు!!



జనసముద్రం న్యూస్ జిల్లా ఇంఛార్జి

అల్లూరి జిల్లాలో పలు ప్రాంతాలలో తుఫాను వలన కురిసిన వర్షాన్ని బట్టి గిరిజన ప్రాంతంలో ఉన్న వాగులు పొంగి రాకపోకలు స్తంభించినటువంటి పరిస్థితులు,, కొయ్యూరు మండలంలో కాకరపాడు,, ఐటిడిఏ కాలనీ,, వంతెన లు జలమయమయ్యాయి. కొయ్యూరు,,మండల అధికారులు ఆఫీసులకు వెళ్ళటానికి కొన్ని గంటలు వాగు ముందు నిలబడి వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. చింతపల్లి వెళ్లాలంటే పెద్దమాకరం రామరాజుపాలెం తాత్కాలిక వంతులు జలమయమయ్యాయి,, నీరు ఎక్కువ అవ్వటం వల్ల ప్రయాణికుల కూ ఇబ్బందులు తప్పలేదు,, ముఖ్యంగా ఐటిడిఏ కాలనీ , కాకరపాడు వంతెన లు ప్రాచీన కాలంలో నిర్మించినవి, కురుస్తున్న వర్షాలకి వంతెనపైబడి నీళ్లు పారుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి,, ఈ గ్రామాలలో పెద్దవంతులు నిర్మించాలని ప్రజల ఆవేదన వ్యక్తం .వడిగా ప్రవహిస్తున్న నీటిలో ప్రజలు దిగకుండా,, రెవెన్యూ సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు.

ప్రయాణికులకు కట్టు డి ట్టమైనటువంటి విధానంలో నియంత్రించగలిగారు .

కొన్ని గంటల తర్వాత క్రమక్రమంగా వంతెన లు మీద పారే నీరు తగ్గటం వల్ల ప్రయాణికులు ప్రయాణాలు క్షేమంగా కొనసాగించారు. అల్లూరి జిల్లాలో అనేక ప్రాంతాల్లో భారీగా కురిసిన వర్షాలవలన,, ప్రయాణించుటకు ప్రజలు చాలా ఇబ్బందులు పాలయ్యారు.

# 400 గ్రామపంచాయతీలకు లక్ష రూపాయలు చొప్పున నేరుగా విరాళం అందించే కార్యక్రమం

**- 400 గ్రామాలకు ఒకేసారి అందించేదా కార్యక్రమం నిర్వహణ.**
**- గ్రామాలకు పవన్ కళ్యాణ్ చేస్తున్న సాయం అపూర్వం**
**- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ రెడ్డి అప్పల నాయుడు**





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 9

ఉప ముఖ్యమంత్రివర్యులు, శ్రీ పవన్ కళ్యాణ్ వరద బారిన పడిన 400 గ్రామపంచాయతీలకు లక్ష రూపాయల చొప్పున విరాళాన్ని ఇటీవలే ప్రకటించారు.. దీనిలో భాగంగా సోమవారం స్థానిక ఏలూరు జిల్లా పంచాయతీ పరిషత్ కార్యాలయంలో నందూ ఉమ్మడి పశ్చిమ జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీ రెడ్డి అప్పలనాయుడు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, దెందులూరు సమన్వయకర్త శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మి గోపాలపురం జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీ దొడ్డిగర్ల సువర్ణ రాజు సారథ్యంలో దెందులూరు గోపాలపురం నియోజకవర్గాలకు చెందిన 20 కేంద్రాల్లో ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నాయకుల సమక్షంలో సంబంధిత గ్రామాల సర్పంచులకు లక్ష రూపాయలు చొప్పున విరాళాన్ని చెక్కుల రూపంలో అందజేయమని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.. ఏలూరులో జిల్లా పంచాయతీ పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ ఉంగుటూరు శాసనసభ్యులు శ్రీ పట్సమట్ల ధర్మరాజు గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జిల్లా జెడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ హాజరై వారి చేతుల మీదుగా దెందులూరు, గోపాలపురం కీ చెందిన వరద పీడిత ప్రాంత సర్పంచులకు 20 చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కి గ్రామ స్వరాజ్యంపై ఉన్న ప్రేమ అపారమైందన్నారు.. ఏదైనా గ్రామాలకు అనుకోని కష్టం వస్తే వాటికి సహాయం చేయడమే బాధ్యతగా మా ప్రియతమ నాయకులు పవన్ కళ్యాణ్ గారు తీసుకున్నారు.. పవన్ కళ్యాణ్ గారు అందించే ఈ విరాళం పూర్తిగా ఆయా గ్రామాల అభివృద్ధికి, వరదల్లో నష్టపోయిన గ్రామ ఆస్తుల పరిరక్షణకు, పారిశుద్ధ్యానికి, ఆరోగ్య శిబిరాలకు ఇతర అవసరాలకు అవి ఉపయోగపడతాయని అన్నారు.. గతంలో ఏ నాయకుడు ఇవ్వని విధంగా సొంత నిధులను పంచాయితీలకు ఇవ్వడం చాలా గొప్ప విషయం అని తెలియజేశారు.. ఈ వదాన్యత ఎంతో విలువైనది.. దీనిని రాష్ట్ర ప్రజలు అందరం కూడా గ్రహించాలన్నారు.. ఈ నిధులు పవన్ కళ్యాణ్ గారి కష్టార్జితం.. అవి గ్రామాలకు ఉపయోగపడాలన్నదే పవన్ కళ్యాణ్ గారి ముఖ్య ఉద్దేశం అని అన్నారు.. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ 6 జిల్లాలకు సంబంధించి 400 గ్రామపంచాయతీలకు నిధులు అందించే కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు.. గ్రామపంచాయతీలకు పవన్ కళ్యాణ్ గారు ఎంత నిజాయితీగా అండగా ఉన్నారనే విషయాన్ని ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ గారి నిబద్ధత, పార్టీ సిద్ధాంతాలను కూడా గ్రామాలు తెలియజేయడానికి ఈ కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. .జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి మాట్లాడుతూ వరదల సమయంలో వయసును సైతం లెక్క చేయకుండా ప్రజల కోసం రేయనక పగలదానక కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు బాధితులకు ఎంతో అండగా ఉంటూ వారిని కంటికి రెప్పలా కాపాడారని వివరించారు.. ఇది ఇలా ఉండగా గతంలో పంచాయితీ నిధులు కూడా స్వాహా చేసిన ప్రభుత్వం ఈరోజు వరద పీడిత ప్రాంతాలకు ఎటువంటి సహాయం చేయకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్న సహాయంపై విష ప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.. ఏలూరు, దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఇటువంటి శ్రేష్ట సమయంలో రాజకీయాలకు తావు లేకుండా అందరం సహృదయంతో కష్టాల్లో ఉన్నవారికి సాయపడటమే అసలైన మానవత్వం అని ఆయన వివరించారు.. గతంలో పంచాయతీలకు ఎటువంటి నిధులు కేటాయించకపోగా ఉన్న నిధులను అప్పటి ప్రభుత్వం లాక్కున్న రాని ఇప్పుడు పవన్ కళ్యాణ్ గారు సొంత డబ్బులు పంచాయితీలకు నిధులుగా ఇవ్వడం చాలా హర్షనీయంగా ఉందని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా డిపీఓ తూటిక శ్రీనివాస్ రావు,సిఈఓ సుబ్బారావు,జనసేన నాయకులు నారా శేషు, రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ళా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్, బీజేపీ నాయకులు నడపాన దాన భాస్కర్ రావు, గుమ్మడి చైతన్య, విక్రమ్ కిషోర్, స్థానిక ప్రజాప్రతినిధులు పలు గ్రామ పంచాయితీల అధికారులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన,తెలుగుదేశం,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు భారీ సంఖ్యలో హాజరయ్యారు..

# బోరు పనులకు శంకుస్థాపన చేసిన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు





(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) దొరసానిపాడు, సెప్టెంబర్ 9: ద్వారకాతిరుమల మండలందొరసనపాడు గ్రామం లో పేద ప్రజల వారి అవసరాలు తీర్చే విధంగా వారికి కొండంత అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పార్టీ.తమ విధి నిర్వహణలో భాగంగా పేద బడుగు బలహీన వర్గాలకి సేవ చేసే విధంగా ముందుకు సాగుతుందని అని ఎమ్మెల్యే మద్దిపాటి అన్నారు. గత 20 సంవత్సరాల నుండి మండలంలోని దొరసానిపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో మంచినీటి బోరు లేక కాలనీవాసులు నీళ్ల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాలనీవాసులు ఎమ్మెల్యే మద్దిపాటి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బోరు ఏర్పాటు చేస్తామని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే అభ్యర్థిగావాగ్దానం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం ఉదయం 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే బోరు పనులకు గోపాలపురం నియోజకవర్గం ప్రజల ఆశీస్సులతో ఎన్డీఏ కూటమి మద్దిపాటి వెంకటరాజుఎమ్మెల్యే దొరసానిపాడు గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం శంకుస్థాపన చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇదేం కర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రామ్ని రాష్ట్రవ్యాప్తంగా చేపడితే దానిలో భాగముగా గ్రామంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చేసేఅరాచకాలనుప్రజలకువివరించడానికిపర్యటిస్తుండ గా వైసిపి నాయకులు కొంతమంది అడ్డుకున్నారు.5 సంవత్సరాల పరిపాలనలో అన్ని అరాచకాలే తప్ప పేద ప్రజలకు సహాయపడే కార్యక్రమాలు ఏ ఒక్కటి చేయలేదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, (సత్తిపండు) మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు పోలిన శ్రీను, మాజీ జెడ్పిటిసి దేవరపల్లి వీరస్వామి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుమద్దిపాటి రత్నాజీ, రాయపాటి సోమేశ్వరరావు, కారుమంచి మురళి, పసుమర్తి సోమ శేఖర్, మద్దాల వెంకటేశ్వరరావు,(మాస్‌లీడర్)లక్కబత్తులఇమ్మానుయేలు, బాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాక్షసులు ఎంత తెలివైన వాళ్ళై నా దైవం ముందు ధర్మము ముందు ఓడిపోవాల్సిందే ప్రవచనకర్త ఉంగరాల ఆదివిష్ణు



గోకవరం. జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9

రాక్షసులు ఎంత తెలివైన వాళ్ళై నా దైవం, ధర్మము ముందు ఓడిపోవాల్సిందేని ప్రవచనకర్త ఉంగరాల ఆదివిష్ణు అన్నారు.

వినాయకుడి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన గోకవరం లోని పాత బస్సు స్టాండ్ సమీపంలోని మద్దాల బ్రదర్స్ వారి వీధిలో యువతి యువకులు ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద తొమ్మిది రోజులు వినాయకుడికి తొమ్మిది మంది దంపతులు తో ఉదయం, సాయంత్రం పండితులు కోట చైతన్య శర్మ వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకుని ప్రవచనకర్త ఉంగరాల ఆదివిష్ణు గణపతి తత్వం పై ప్రవచనం తెలియజేశారు. రాక్షసులు ఎంత శక్తివంతులైన ఎంత తెలివైన వాళ్ళు అయినా దైవం, ధర్మం ముందు ఓడిపోవాల్సిందేని ప్రవచనకర్త ఉంగరాల ఆదివిష్ణు అన్నారు. మూషికాసురుడు అనే రాక్షసుడు తల్లి గర్భములో నుండి జన్మించిన వ్యక్తి తో మరణం లేని వరం కోరుకోవడం తో పుట్టిన ప్రతి వ్యక్తికి మరణం తప్పదని దేవతలు చెప్పడంతో అతి తెలివిగా తల్లి గర్భం నుండి జన్మించని వ్యక్తి , ఒకే జన్మలో రెండుసార్లు జన్మించి, రెండు రూపాల్లో ఉన్న వారి చేతుల్లో నే తనకు మరణం ఉండాలని వరం కోరుకోవడం ( అసాధ్యం అని ఆ విధంగా) అతి తెలివిగా వరం కోరుకోవడం తో దేవతలు ఆ వరాన్ని ప్రసాదించడం జరిగిందన్నారు. లోక కంటకుడైన రాక్షస సంహారం కోసం జగన్మాత పార్వతి దేవి సృష్టిలోనే అపూర్వమైన రీతిలో గణపతిని సృష్టించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ధర్మసంస్థాపన చేయించిన అద్భుతమైన అవతారమే గణపతి అవతారమన్నారు. గణపతి గణాధిపత్యం కోసం జరిగిన పోటీలో బుద్ధి కుశలతను ఉపయోగించి తల్లిదండ్రుల శక్తిని గ్రహించి వారిని పూజించి గణాధిపత్యాన్ని పొంది లోకంలో ఆది పూజలందుకుంటున్నటువంటి ప్రజ్ఞాశాలి గణపతి అని ప్రతి యువకుడు గణపతిని ఆదర్శంగా తీసు కోవాలని ఆయన తల్లిదండ్రులను పూజించే లోకంలో పూజలు అందుకుంటున్నాడని ఆయనని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి యువకుడు తల్లిదండ్రులను పూజించాలని తద్వారా తల్లిదండ్రుల మార్గదర్శనములో సమాజంలో గౌరవాన్ని పొందుతారన్నారు. ప్రవచనం అనంతరం ప్రవచనకర్త ఉంగరాల ఆది విష్ణు ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ఏలూరు నగర వ్యాప్తంగా గణపతి నవరాత్రోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు.



జనసంద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 9

ఏలూరు విజయ విహార్ సెంటర్, నాని ఫ్రూట్, రామ్ లక్ష్మణ్ జిమ్, 1 టౌన్ రామకోటి, కూరగాయల మార్కెట్, కుండి సెంటర్ కొలువుదీర్చిన భారీ గణపయ్య విగ్రహాలను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి దర్శించుకుకొని ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమల వద్ద ఎమ్మెల్యే చంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఏలూరు నగర వ్యాప్తంగా వినాయక చవితివేడుకలను యువత అత్యంత భక్తిశ్రద్దలతోనిర్వహించుకోవడంఆనందదాయకమన్నారు. గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే చంటి,,, ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోన్ననిర్వాహకులనుప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మామిళ్ళపల్లి పార్ధసారధి, గూడవల్లి వాసు, నాయుడు సోము, కార్పొరేటర్ కత్తెర రామ్మోహన్‌రావు, పిల్లరిశెట్టి సంధ్య సురేష్, మారం అను మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 11,283 హెక్టార్లలో పంటలకు నష్టం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 9, పల్నాడు జిల్లా .

వర్షాల ధాటికి పల్నాడు జిల్లాలో మొత్తం 11,283 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని అధికారులు ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. ఇందులో ఎక్కువగా పత్తిపంటకు నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. పత్తి 9323 హెక్టార్లు, వరి 1098 హెక్టార్లు, కంది 251 హెక్టార్లు, మినుము 100 హెక్టార్లు, పెసర 19 హెక్టార్లు నష్టం వాటిల్లింది. అయితే ప్రస్తుతానికి ప్రాథమిక అంచనా మాత్రమే వేశామని అధికారులు తెలిపారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# 63వ బూత్ లోని 10వ వార్డు లో జరిగిన వినాయక చవితి వేడుకలు పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 9,
పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.

మాచర్ల పట్టణం నందు పదో వార్డ్ లోని 63వ బూత్ నందు వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కంభంపాటి అనిల్, కజ్జం సైదయ్య లను కమిటీ సభ్యులు శాలువా లతో సన్మానించారు.

ఈ వేడుకలో టిడిపి పట్టణ యువ నాయకులు కంభంపాటి అనిల్ , పట్టణ టిడిపి సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య మరియు టిడిపి కార్యకర్తలు చల్లా హనుమంతు, దాచేపల్లి సైదులు, మహిళా అధ్యక్షురాలు వేముల మంగమ్మ , వార్డు యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర , పాగళ్ల పూర్ణచంద్రరావు , పాగళ్ల బాలచంద్రుడు, ఉప్పు తోళ్ళ పుల్లారావు , ఉప్పుతోళ్ళ రామాంజి, అందుగుల రాణి మరియు భక్తులు పాల్గొన్నారని 63వ బూత్ ఇంచార్జ్ ఎస్ కే.జానీ భాష తెలియజేశారు.

## పాఠశాల తనిఖీ





జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9 పుల్లలచెరువు మండలంలోని ఎం ఎర్రబాలెం, మర్రి వేముల ఎస్సీ, గాజులపాలెం, సింగపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు ను ఎంఈఓ లు బి సామ్యూల్ జాన్, ఎం జె ఇందిరా ప్రసాద్ లు సోమవారం తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్ ఇ ఓ లు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, నాణ్యమైన విద్యను అందించాలని, ప్రతిరోజుఉదయం,సాయంత్రం ఫేషియల్ అటెండెన్స్ వెయ్యాలని, సెలవు పెట్టి ఉంటే లీవ్ అప్లై చేయాలని తెలియజేశారు. అనంతరం,రికార్డులను పరిశీలించారు.మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, విద్యార్థులసామర్థ్యాలనుపరిశీలించారువిద్యార్థులుతెలుగు, ఇంగ్లీష్ లోరాయడం,చదవడం, గణితంలో చతుర్విధ ప్రక్రియల యందు సామర్థ్యాలను పరిశీలించారు
ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి,రాధాకృష్ణ,సహినా,ఉపాధ్యాయులు పాల్గొన్నారు


## విజయవాడ వరద బాధితులకు మెప్మా సభ్యుల ఆర్థిక సహాయం




జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 9,
పల్నాడు జిల్లా, మాచర్ల.

విజయవాడ లోని వరద బాధితుల కోసం మాచర్ల పట్టణ మెప్మా సభ్యుల ఆధ్వర్యంలో 79,400రూ.లు విరాళం అందించటం జరిగింది. ఈ మేరకు 79,400రూ.ల చెక్కు ను మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు చేతుల మీదుగా ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కు అందజేశారు. మాచర్ల పట్టణానికి పేదరిక నిర్మూలన సంస్థ కు చెందిన మహిళలు అందరూ కలిసి వారి వంతుగా ఈ నగదు అందజేశారని మెప్మా అధికారి సుబ్బారావు తెలిపారు.

## గన్నవరం లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 9,
పల్నాడు జిల్లా, మాచర్ల మండలం.

వినాయక చవితి పండుగ సందర్భంగా మాచర్ల మండలం లోని గన్నవరం గ్రామంలోని గ్రామస్తులు కలిసి వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేశారు. ప్రతి రోజు గ్రామస్తులు వినాయకుడి కి పూజలు నిర్వహించి నైవేద్యం భక్తులకు అందజేసేవారు. వినాయకుడు ప్రతిరోజు పూజలు అందుకొనేవారు.
ఈ పూజా కార్యక్రమంలో గ్రామంలోని పిల్లలు, పెద్దలు, మహిళలు పాల్గొనేవారు.

## ఎల్కతుర్తి జనసముద్రం న్యూస్ రిపోర్టర్ అశోక్ అస్తమయం.

### అశోక్ మృతి అత్యంత బాధాకరం.జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి సతీష్ ఎర్రోళ్ల.



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ (సతీష్ ఎర్రోళ్ల) సెప్టెంబర్ 9: చిన్న వయసులోనే గుండెపోటుతో అశోక్ మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయం.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలి.వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటు
నివాళులు అర్పించిన జర్నలిస్టులు.ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె అశోక్ ఇవ్వాళ ఉదయం హైదరాబాద్ లో కిమ్స్ దవాఖానలో చనిపోయారు.పది రోజుల క్రితం గుండెపోటు రావడంతో అశోక్ ను హైదరాబాద్ కు తరలించారు.అక్కడ పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం చనిపోయారు.అశోక్ ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంతంలో అందరికీ సుపరిచితుడు.1995-2000 సంవత్సరం లో జీపు నడిపిస్తూ జీవనం సాగించేవారు.తదనాంతరం వ్యవసాయం చేస్తూనే వివిధ పత్రికలలో విలేకరిగా పనిచేశారు.ప్రస్తుతం ఎల్కతుర్తి మండలంలో "జన సముద్రం" న్యూస్ రిపోర్టర్ గా కొనసాగుతున్నారు.అశోక్ కు భార్య,ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.అశోక్ మృతదేహాన్ని హైదరాబాద్ నుండి తీసుకురావాల్సి ఉంది.మంగళవారం ఉదయం అతడి స్వగ్రామం చింతలపల్లి లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అశోక్ మృతి చెందాడన్న సమాచారం తెలుసుకున్న తోటి మిత్రులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అతడి ఇంటికి తండోపతండాలుగా చేరుకుని సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు.అశోక్ సీనియర్ రిపోర్టర్ గా వివిధ పత్రికలలో పనిచేశారు.వారి మృతి పట్ల జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రోల్ల సతీష్ సంతాపం వెలిబుచ్చి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతున్ని ప్రార్థించారు.హింగే అశోక్ చింతలపల్లె ఎల్కతుర్తి మండలం పత్రికా రిపోర్టర్ మా తోటి సహచర మంచి మిత్రుని కోల్పోయాం అని తెలుపుటకు చింతిస్తున్నాం అశోక్ మీరు ఎక్కడున్నా మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాం.కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరుకుంటు మీ కుటుంబానికి సానుభూతి సంతాపాన్ని తెలియపరుచుతూ నివాళి అర్పిస్తున్నాం.జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఏర్రోల్ల సతీష్ ,ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి,సంతాజి మాజి మండలాధ్యక్షులు.బొమ్మనపల్లి అశోక రెడ్డి టీపీసీసీ కార్యదర్శి.డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు మాజి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి. శనిగరపు స్వరూప జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,శనిగరపు వెంకటేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి,మండ సుమన్ గౌడ్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు.

# సీ.ఎం. గవర్నర్ ల దృష్టికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పని తీరు, డీఈవో అవినీతి అంశాలు

## అవినీతి డీఈఓ-కరీంనగర్ కు జిల్లా కలెక్టర్ అండదండలు









జనసముద్రం జమ్మికుంట (టౌన్)
న్యూస్ ప్రతినిధి: 9 సెప్టెంబర్

తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పనితీరు, వ్యవహార శైలి, డీఈవో కరీంనగర్ జనార్దన్ రావు అవినీతి బాగోతాలు తదితర అంశాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు.
ప్రశ్నించే గొంతుక ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయను తీవ్ర అణచివేతకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న విషయం తెలిసిందే.
డీఈవో కరీంనగర్ సి. హెచ్.వి.ఎస్.జనార్దన్ రావుకు సంబంధించిన సర్టిఫికెట్లు, డీఈఓ ఆఫీస్ కు మంజూరు కాపాడిన నిధులు, తీర్మానాలు, యూసీలు తదితర వివరాలను సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) ద్వారా కోరగా దళిత సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు (రాం. రాజయ్య) ని తీవ్ర అణచి వేతకు గురి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ మరియు డీఈవోలు ఇద్దరు ఒకే సామాజిక వర్గం (బ్రాహ్మణులు) కావడం గమనార్హం.
తీవ్ర ఆచివేతకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీఈవో ఆఫీసుకు సంబంధించిన నిధులు, ప్రభుత్వ వాహనం నెంబరు, పెట్రోల్/ డీజిల్ బిల్లు రసీదులు, రహస్యంగా ఉంచుతూ బయటకి రానివ్వడం లేదు. డీఈవో కరీంనగర్ జనార్దన్ రావు అవినీతికి జిల్లా కలెక్టర్ కరీంనగర్ పమేలా సత్పతి (మేడం) అండదండలు ఉండడం విశేషం. ఈ విషయాలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.ఎస్. శాంతి కుమారి (మేడం)తక్షణమేస్పందించి ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య కి న్యాయం చేకూర్చాలని కోరారు.

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం, సెప్టెంబర్ 09

వినాయక చవితి సందర్భంగా 124 డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్, గాంధీ నగర్, అనసూయమ్మ మహంకాళి నగర్ మరియు జయానగర్ కాలనీలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమం మరియు అన్న సమారాధన కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది కావున మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీల అసోసియేషన్ సభ్యులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడిన వారిని పదవులు అని మరోసారి రుజువు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి



కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 09
చైర్మన్ బీసీ వెల్ఫేర్ గోపి శెట్టి నిరంజన్ కి శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి సోమవారం రోజు తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ బీసీ వెల్ఫేర్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన గోపిశెట్టి నిరంజన్ ని మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,సంజీవరావు, రేష్మ అరవింద్ రెడ్డి, ఫణీంద్ర కుమార్, లుంగీ రాజు, రాజుముదిరాజ్, శేషగిరిరావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ



కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 09
సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి కొత్తగా నియమితులైన నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సౌజన్య ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు , రఫియా బేగం,వీరబాబు గౌడ్, గోంగుల నవీన్, రాజి రెడ్డి, అగమ్ శంకర్, బల్వంత్ రెడ్డి, వెంకటేష్ పటేల్, హరియా నాయక్, రఫాత్, సాంబా శివ రావు, రవి గౌడ్, ప్రవీణ్(లడ్డు), అరవింద్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, సామ్రాజ్యలక్ష్మి, కృష్ణంరాజు, లింగాల గంగాధర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్ , వరగాని వాసు,కుమార్ యాదవ్, టేకుల ప్రవీణ్, శైలంయాదవ్, మల్లికార్జున్, మౌలెశ్వరరావు, రామచంద్రనాయక్, బాలకృష్ణ, ఈశ్వరమ్మ, రమ, నగీన, ఎర్రోళ్ల విష్ణు, మహేందర్, సన్నీ, విజయ్ కుమార్, దేవా, తులసీదాస్, రవీందర్, రమేష్, గోలి శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, నారాయణరెడ్డి, ఆదిరెడ్డి, బిక్కన్ షా, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## కూకట్ పల్లి కె.పి.హెచ్.బి కాలనీలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం సెప్టెంబర్ 09
కె.పి.హెచ్.బి, కాలనీ నల్ల పోచమ్మ ఆలయం రోడ్ స్ట్రీట్ వెండర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా సుమారు 6వేల మంది భక్తులకు అన్న సంతర్పణ చేశారు
కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారు శేరి సతీష్ రెడ్డి నాయకులు సంజీవరావు ,మేకల మైకేల్, అరవింద్ రెడ్డి,ఫణీంద్ర,రేష్మ,తదితరులు పాల్గొన్నారు

## ఆర్జీలను పెండింగ్ లేకుండా పరిశీలించి పరిష్కరించాలి:కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.09,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు ప్రజల నుండి 51 ఆర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలందించిన ఆర్జీలను ప్రత్యేక దృష్టితో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.

## మద్యం దుకాణంలో చోరీ డబ్బు, మద్యం సీసాలో అపహరణ




జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 09 మెదక్ జిల్లా
చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి చౌరస్తాలోని రేణుకా మాత మధ్య దుకాణంలో గుర్తుతెలియని ఇద్దరు దుండగులు సోమవారం అర్ధరాత్రి మద్యం దుకాణం తాళం పగల కొట్టి క్యాష్ కౌంటర్ లో ఉన్న 50వేల రూపాయల నగదు, 20-25 ఫుల్ బాటిల్ మందు సీసాలను ఎత్తుకెళ్లారు. ఆదివారం రాత్రి మద్యం దుకాణానికి తాళం వేసి నిర్వాహకులు వెళ్లిపోయారు. ఉదయం దుకాణం తీయడానికి వచ్చిన నిర్వాహకులకు మద్యం దుకాణం తాళం పగలు కొట్టి ఉండటానికి గమనించారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ నారాయణ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. ఇద్దరు దుండగులు ముఖానికి కర్చీఫ్ కట్టుకొని షట్టర్ ను పైకి లేపి లోపలికి ప్రవేశించారని ఎస్ఐ తెలిపారు. వినయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

## ఓంకార్ యూత్ ఆధ్వర్యంలో గణనాధుని పల్లకి ఊరేగింపు



జనసముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి పట్టణంలో ని స్థానిక ఓంకార్ ఆశ్రమం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణనాధుడు పల్లకి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుర్రాల శ్రీనివాస్ కాలనీ వాసులు గణేష్ పల్లకిలో పాల్గున్ని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం గుర్రాల ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల సంతోషా శ్రీనివాస్ ఓంకార్ యూత్ సభ్యులు మరియు కలని మహిళా లో తదితరులు పాల్గున్నారు.

# పాత కమిటీ వద్దు కొత్త కమిటీ తో డెవలప్మెంట్ ముద్దు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9



మహబూబాబాద్ జిల్లా టౌన్ పరిధిలో మన పట్టణంలో ఉన్నటువంటి మార్కండేయ మందిరంలో ఆదివారం ఉదయం 10:30 కు నూతన కమిటీ గురించి మరియు మందిరం యొక్క అభివృద్ధి కొరకై 100 మంది కుల బాంధవులం సమావేశం నిర్వహించడం జరిగింది

ఈ సమావేశంలో ప్రతి ఒక్కరూ దాదాపుగా నూతన కమిటీని ఎన్నుకుందామని అనుకున్న సమయంలో వద్దు పాత కమిటీ ఉండాలని ఆ మందిరానికి మేమే ఫౌండర్లమని మార్కండేయ మందిరం మా సొంతమని కుల బంధువులకు ఎవరికీ దాని మీద పెత్తన అవసరం లేదని ఇది మా సొంత డబ్బులతో నిర్మించుకున్న ఆలయం అని కనుక ఇది మేమే నడిపిస్తామని మాకే ఆ హక్కు ఉందని పాత కమిటీ అధ్యక్షుడు అనడం జరిగింది కానీ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న మాట్లాడుతూ సాంప్రదాయ ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన కమిటీని వేయడం జరుగుతుంది కానీ పదవి కాలం అయిపోయి ఆరు నెలలు గడిచిన కూడా ఇంకా అధ్యక్షుల వారికి మోజు తీరడం లేదు కనీసం నూతన కమిటీని ఏర్పాటు చేయడం అనే ఆలోచన కూడా లేక పై విధమైనటువంటి అహంకార మాటలు మాట్లాడడం జరిగింది. కానీ బంధువులారా మార్కండేయ మందిరానికి ఎంతో మంది మన కుల బాంధవులు వివిధ గ్రామాల నుంచి దాతలుగా భక్తితో విరాళాలు ఇచ్చి నిర్మించినటువంటి మార్కండేయ మందిరం మన పద్మశాలిలమందరము మార్కండేయ వారసులం కానీ అది మర్చిపోయి పాత కమిటీ అధ్యక్షుడు ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం ఆయన ఒక్కడే మార్కండేయ వారసున్ని అని మాట్లాడుతున్నాడు కనుక బంధువులారా ఇలాంటి పరిస్థితి మనం మార్కండేయ వారసులం గనుక ఆలోచించి ఈ పెత్తదారులను పదవిపై వ్యామోహం ఉన్న ఇలాంటి వారిని తక్షణమే పదవి నుండి తొలగించి అతి త్వరలో నూతన కమిటీని అందరి కుల బాంధవుల సమక్షంలో ఎన్నుకొని ధర్మో రక్షిత రక్షిత అన్న సూక్తితో మందిర అభివృద్ధికి పాటుపడే అటువంటి నాయకుడినిఎన్నుకొని మన కుల దైవమైటటువంటి మార్కండేయుని దీవెనలతో నూతన కమిటీని ఎన్నుకుందామని అని అన్నారు

అదేవిధంగా ఈ కార్యక్రమంలో మార్కండేయ గుడి సభ్యులు పాల్గొన్నారు

# ఇల్లందకుంటలో రెండవ విడత దళిత బంధు బాధితుల సమావేశం.

# రెండో విడత దళిత బంధు బాధితుల "మొర" ప్రభుత్వం ఆలకించాలి.





జనసముద్రం జమ్మికుంట
(టౌన్) న్యూస్ ప్రతినిధి: 9 సెప్టెంబర్

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం క్షేత్రస్థాయిలో పలువురికి అందకపోవడంతో సమావేశాలు, గర్జనలు నిర్వహిస్తున్నారు.

ఇల్లందకుంట మండల కేంద్రంలో దళిత బంధు రెండో విడత రానివారు సమావేశం కావడం జరిగింది.

ఈ సమావేశంలో రెండో విడత దళిత బంధు అర్హులు లబ్ధిదారులు పలుమార్లు ప్రభుత్వానికి, అధికారులకు తమ రోధనలను విన్నవించారు.

నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ ఆవేదనలను ఆలకించి రెండో విడత దళిత బంధు అమలు చేయాలని "డిమాండ్" చేశారు.

పలువురు ఎంచుకున్న యూనిట్లు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి దాపురించిందని, షాపులు యజమానులకు అద్దె చెల్లించలేని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఎంచుకున్నయూనిట్లనుఅభివృద్ధివైపునడపలేకపోతున్నామని, మధ్యలోనే యూనిట్లు ఆగిపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి వీలైనంత త్వరగా దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలని అర్హులు (లబ్ధిదారులు) కోరుతున్నారు.

అంబేద్కర్ అభయ హస్తం పేరుతో పథకాన్ని ముందుకు సాగిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను మేధావి వర్గాలు, సామాజిక కార్యకర్తలు, సామాజిక విశ్లేషకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రతి పక్షాల నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశాయి.

# వరద బాధితులకు నిత్యవసరాలు అందజేత





కామేపల్లి జనసముద్రం సెప్టెంబర్ 9:

భారీ వర్షాలతో ఖమ్మం పట్టణంలో పలు ప్రాంతాలలో మున్నేరు వరద ప్రవాహం కారణంగా నీట మునిగి ఇబ్బందులకు గురైన స్థానికులకు తిరుమల ట్రస్ట్ సేవా సంస్థ నిర్వాహకుడు చల్ల తిరుమలరావు అండగా నిలిచారు. దానవాయిగూడెం, ధంసలాపురం ,పంపింగ్ వెల్ రోడ్డు, రాజీవ్ స్వగృహ ప్రాంతాల్లో స్థానికులకు రూపాయలు 50000 విలువైన నిత్యవసర సరుకులను వరద బాధితులకు సోమవారం అందజేశారు. సభ్యులు సాయి నాగరాజు ఉపేంద్ర చిరంజీవి పాల్గొన్నారు.

# సేవా లాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవాలాల్మహారాజ్ జండా ఎగరేయడం జరిగింది



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9 వికారాబాద్ జిల్లా పరిగి లో సేవా లాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది,అధ్యక్షులు శంకర్ నాయక్,గౌరవ అధ్యక్షులు రవి నాయక్,జిల్లా సలహా దారులు కొర్ర బాలకృష్ణ నాయక్,ప్రధాన కార్యదర్శి మోహన్ ,సీనియర్ సలహాదారులు బాబ్యా నాయక్,తాలూకా అధ్యక్షుడు భాస్కర్ నాయక్,తులసిరం నాయక్, ఈ కార్యక్రమానికి విచ్చేసిన సేవా లాల్ సేన సైనికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా సేవా లాల్ సేన రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి అజయ్ నాయక్ గారి ఆధ్వర్యం,హరినాథ్,రాజ్కుమార్ నాయక్ గారి సహకారం తో కార్యక్రమం చెయ్యడం జరిగింది. సేవా లాల్ సేన సాధించిన గొప్ప విజయాలను , చేసిన ఉద్యమాలను ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నేను సైతం నా జాతి కోసం అని పని చేస్తూ వస్తున్న సందర్భం గుర్తు చేసుకున్నారు.

# కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్





జనసముద్రం సెప్టెంబర్ 09: డిండి:

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గిరమోని సైదులు ఇటీవల వెన్నెముక శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకొని సైదులును,కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు రామావత్రవీంద్రకుమార్సోమవారం పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ పార్టీ అన్ని విధాలుగా సైదులు కు అండగా ఉంటుందని కుటుంబసభ్యులకు భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు,పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్,నాయకులు బల్ముల తిరుపతయ్య,ఎం డి రషీద్,పీర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.


# అడపాల లక్ష్మీదేవి మృతి బాధాకరం

# -మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



జనసముద్రం సెప్టెంబర్ 09: డిండి:- నల్లగొండ జిల్లా డిండి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన అడపాల శేఖర్ రెడ్డి తల్లి లక్ష్మీదేవి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం చెరుకుపల్లి గ్రామంలో లక్ష్మీదేవి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ లక్ష్మీదేవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు,డిండి పట్టణ అధ్యక్షులు గిర మోని శ్రీనివాస్,నాయకులు బొడ్డుపల్లి జయంత్,వెంకటేష్,తదితరులుపాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ గా ఇలా త్రిపాఠి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి
సెప్టెంబర్ 9(జన సముద్రం)

మంచిర్యాల జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ గా ఇలా త్రిపాఠి

మంచిర్యాల జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ గా ఇలా త్రిపాఠిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రస్తుత కలెక్టర్ గా ఉన్న కుమార్ దీపక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యుల సూచన మేరకు ఆయన విశ్రాంతి తీసుకోవలసి ఉండడంతో ప్రస్తుతం తెలంగాణ టూరిజం డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఇలా త్రిపాఠిని జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ గా ప్రభుత్వం నియమించింది.

# పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కలిసిన ఎలిమినేటి జంగారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.09)

జనసముద్రం న్యూస్ మోటకొండూర్:-హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో నూతన పిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోటకొండూరు ఉపసర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి.

# తపాల్ పూర్ సిపిఎం నూతన గ్రామ కమిటీ కార్యదర్శిగా :- ఆత్రం రాజు





జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 9

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తపాల్ పూర్ గ్రామంలోని కొలం గూడ శాఖ మహాసభ కామ్రేడ్ ఆత్రం సుధాకర్ అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులుగా కామ్రేడ్ కే లింగన్న, కే బుచ్చయ్య హాజరైనారు. సిపిఎం గ్రామ భాగంగా ఆదివారం రోజున జన్నారం మండలంలోని తపాల్ పూర్ సిపిఎం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం మండల నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేస్తామని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలు తదితర వాటిపై చర్చించారు. అలాగే సిపిఎం నూతన గ్రామ కమిటీ కార్యదర్శిగా ఆత్రం రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కే బుచ్చన్న, కే లింగన్న, అంబటి లక్ష్మణ్, దాసన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా పారిశుధ్యం పట్టించుకోని అధికారులు

# ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



జనసముద్రం న్యూస్ భీమారం:

భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని బస్టాండ్ దగ్గరలోని ఊర చెరువు డంపింగ్ యార్డ్ ల తయారైంది జాతీయ రహదారి నుండి సుంకరి పల్లె వరకు చెరువు కట్ట ఉంది చెరువు కట్ట పైనుండి సుంకరి పల్లె ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు అధికారుల నిర్లక్ష్యం వల్ల కొందరు చెరువు కట్టపై అలాగే చెరువులో చెత్త వేస్తూ ఆ ప్రాంతాన్ని అపరిశుభ్రం చేస్తున్నారు ఆ దారి గుండా నడిచి వెళ్లేవారు ముక్కు మూసుకుని వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది కాబట్టి అధికారులు స్పందించి ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# హింగే అశోక్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ శాసనసభ్యులు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 9 ఉప్పల్ ప్రతినిధి:

ఎల్కతుర్తి మండల కేంద్రం లోని చింతలపల్లి గ్రామానికి చెందిన జన సముద్రం పత్రికేయులు హింగే అశోక్ హఠాత్ మరణం పట్ల హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందరితో కలిసి మెలిసి ఉండే మంచి మనస్తత్వం పాత్రికేయ వృత్తికి సరియైన నిర్వచనం అశోక్ అన్నారు. ఆయన మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి మదన్మోహన్రావు సాంబమూర్తి గౌడ్ సాతూరి చంద్రమౌళి ప్రదీప్ బాబు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు యూత్ నాయకులు సంతాపం తెలిపారు.

# మంచిర్యాల జిల్లా లో బిజెపి సభ్యత్వ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9
( జనసముద్రం న్యూస్)

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గారి ఆధ్వర్యంలో ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మరియు రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ హాజరై సభుత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం మంచిర్యాల బార్ అసోసియేషన్ లోని పలువురు న్యాయవాదులు బీజేపీ సభ్యత్వం తీసుకోవడంతో వారికి బీజేపీ సభ్యత్వ కార్డులు హరీష్ బాబు , ఆకుల విజయ , మరియు రఘునాథ్ వెరబెల్లి, అందజేయడం జరిగింది.

# ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట
:సెప్టెంబర్ 09:

సాహితీస్రవంతిలక్షెట్టిపేటఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 110 వ జయంతి వేడుకలను సోమవారం స్థానిక గుడ్ షెఫర్డ్ హైస్కూల్లోఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నూటెంకి రవీంద్ర మాట్లాడుతూ.....

కాళోజీ నారాయణరావు తెలంగాణ భాష, సాహితీ రంగంలోనూ, సామాజిక, రాజకీయ ఉద్యమ రంగాల్లోనూ చేసిన కృషిని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, ఆయన ఆశయ సాధనకై పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లేదేళ్ళ రాజేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ టెన్నిసన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న కనకబోయిన నాగరాజు



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.09,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-రవీంద్రబారతి మిని హాల్లో వల్లూరి ఫౌండేషన్ ఛైర్మెన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధకృష్ణ జయంతి సందర్భంగా వివిధ రకాల సమాజ సేవకులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఆలేరు శాసన సభ్యులు విప్ బీర్ల అయిలయ్య,ముషీరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్,టీవీహెచ్ఎస్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ని "తెలంగాణ సోషల్ సర్వీస్"అవార్డుతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో దైవజ్ఞా శర్మ,టీవీహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ మరియు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండ జగన్ పొన్నం ప్రసాద్ అలాగే వివిధ రకాల సమాజ సేవకులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram